జూన్ 2003 Rs. 10/-



చందమామ








కొత్త టేస్టీ బార్
చాక్లెటీ మజాతో





*MRP inclusive of all taxes. Net weight: 15g.

Visit: www.parleproducts.com

ఈ నెల విశేషాలు   సంపుటి 108   జూన్ 2003   సంచిక 6











ఈ సంచికలో ...

SUBSCRIPTION

For USA and Canada
Single copy $2
Annual subscription $20
Remittances in favour of Chandmama India Ltd.
to
Subscription Division
CHANDAMAMA INDIA LIMITED
No. 82, Defence Officers Colony
Ekkatuthangal, Chennai - 600 097
E-mail : subscription@chandamama.org

చందా
ఎయిర్ మెయిల్ ద్వారా అన్నిదేశాలకు
పన్నెండు సంచికలు రూ : 900
ఇండియాలో బుక్‌పోస్ట్‌ద్వారా రూ.120లు
చందా డబ్బు డివూ ండ్ డ్రాఫ్టు ద్వారాగానీ,
వు నిఆర్డర్ ద్వారాగానీ
'చందవూ వు ఇండియూ లివి ుటెడ్'
పేరట పంపండి.



వ్యవస్థాపకులు
బి. నాగిరెడ్డి - చక్రపాణి

కలలు కందాం రండి!

మీ చిన్ని తమ్ముళ్ళు, చిట్టి చెల్లాయిలు ఇంకా అలాంటి చిన్నారుల కోసం మన సంస్థ వెలువరిస్తున్న 'జూనియర్ చందమామ'ను గురించి మీకు ఈపాటికి తెలిసే ఉంటుంది. చిన్నారుల హృదయాలలో మంచి భావాలను ప్రవేశపెట్టి, మాతృదేశ వారసత్వం పట్ల మంచి అవగాహన పెంపొందించాలంటే - వారికి అర్థవంతమైన విషయాలను ఆకర్షణీయంగా అందించవలసిన అవసరం ఉందన్న విషయం గుర్తించడమే ఈ సాహసోపేత కార్యానికి స్ఫూర్తినిచ్చింది. ఈ లక్ష్యానికి రూపం ఇవ్వడానికి పలువురు అంకితభావంతో కృషిచేస్తున్నారు. పత్రికను మొదట ఆంగ్లంలో తీసుకువస్తున్నాం.

'జూనియర్ చందమామ' తొలిసంచికను ఏప్రిల్ 10వ తేదీ భారత రాష్ట్రపతి శ్రీ ఏ.పీ.జె. అబ్దుల్ కలాం సహృదయంతో అందుకున్నారు. కొత్త పత్రికను చూసి ఆయన చాలా సంతోషించి, దీనికి చిన్నారుల జీవితంలో సముచిత స్థానం లభించాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఇది మనకు స్ఫూర్తినీ, ఉత్సాహాన్నీ ఇనుమడింపజేసే విషయం!

ఆ సందర్భంగా ప్రకాశవంతమైన బంగారు భవిష్యత్తుకోసం చిన్నారులు కలలు కనాలన్న విషయాన్ని రాష్ట్రపతి ప్రస్తావించడం హృదయాన్ని కదిలించింది. భవిష్యత్తును గురించి ఘనంగా కలలు కని - ఆ కలలను నిజం చేసుకునే పట్టుదల, కృషి, ధైర్యం, ఓర్పు ఉన్నప్పుడే ఉజ్జ్వల భవిష్యత్తు సాధ్యం, అన్నారాయన.

స్ఫూర్తిప్రదమూ, వివేకవంతమూ అయిన ఈ మంచి సలహాను పిల్లలందరూ పాటించాలి. ఉజ్జ్వల భవిష్యత్తు కోసం స్పష్టంగా కలలు కనగలిగినప్పుడే, వ్యక్తిగతంగా సంతోషం పొందగలమన్న సంగతిని మరిచిపోకూడదు.

సంపాదకుడు : **విశ్వం**



హీరోస్ ఆఫ్ ఇండియా క్విజ్‌లో పాల్గొని ఆకర్షణీయమైన బహుమతులు గెలుచుకోండి!

హీరోస్ ఆఫ్ ఇండియా - 21

మన దేశానికి గొప్ప సంగీత సంప్రదాయం ఉన్నది. ఇక్కడ కొందరు సంగీత విద్వాంసుల గురించి ప్రస్తావించాం. మీరు ఎందరిని గుర్తుపట్టగలరో చూడండి.

అన్నీ సరైన సమాధానాలు గల మూడు ఎంట్రీలు సైకిళ్ళను బహుమతులుగా అందుకుంటాయి!★



1 కర్నాటక సంగీత త్రిమూర్తులలో పిన్నవయస్కుణ్ణి. ప్రధానంగా నేనొక వీణావాద్యకారుణ్ణి. సంస్కృత గీతాలకు పాశ్చాత్య బాణీలను సమకూర్చాను. నేనెవరిని?

---

2 కర్నాటక, హిందూస్థానీ ఉభయ సంగీతాలకూ గీతాలు రచించాను. నేను తిరువాన్కూరు మహారాజును కూడా. నేనెవరో మీకు తెలుసా?

---

3 నేను పేరుగాంచిన ధ్రుపద్ గాయకుణ్ణి. గ్వాలియర్ తోమర్‌లో మహారాజా మాన్‌సింగ్ ఆస్థానకవిని. నా పేరేమిటో తెలుసా?

---

4 నేనొక భక్తకవిని (1484-1564). 4,75,000 భక్తిగీతాలు రచించాను. నేనెవరిని?

---

5 1424-1503 మధ్యకాలంలో జీవించాను. తిరుమల వేంకటేశ్వరస్వామిని స్తుతిస్తూ దాదాపు 32,000 కీర్తనలు రచించాను. నా పేరేమిటి?

ప్రతి ప్రశ్నకు దిగువ చుక్కలతో చూపినచోట మీ సమాధానాలను స్పష్టంగా రాయండి. ఈ ఐదుగురిలో మీకు చాలా ఇష్టమైన సంగీతవిద్వాంసుడు ఎవరు? ఎందుకు? అన్న విషయాలను పది పదాలకు మించకుండా రాయండి.

నా అభిమాన సంగీత విద్వాంసుడు ::

....

....

పాల్గొనేవారి పేరు : ....

వయస్సు :.............తరగతి: ....

చిరునామా :..

....

పిన్ .... ఫోన్: ....

పాల్గొనేవారి సంతకం: ....

తల్లి/తండ్రి సంతకం:.....................

వివరాలన్నీ పూర్తిగా నింపాక, ఈ పేజీ కత్తిరించి 2003 జూలై 5వ తేదీలోగా అందేలా ఈ చిరునామాకు పంపండి:

హీరోస్ ఆఫ్ ఇండియా క్విజ్-21
చందమామ ఇండియా లిమిటెడ్
82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ
ఈక్కాట్టుత్తాంగల్, చెన్నయ్-600 097.

బహుమతులను మీకు అందజేస్తున్నవారు



<u>సూచనలు:</u>

1. 8-14 ఏళ్ళ లోపు వయసు పిల్లలందరూ ఈ పోటీలో పాల్గొనవచ్చు.
2. ఈ పోటీకి వచ్చే అన్నిభాషల ఎంట్రీల నుంచి ముగ్గురు విజేతలు ఎంపిక చేయబడతారు. విజేతలు వారికి తగిన సైజు సైకిళ్ళు అందుకుంటారు. సరైన సమాధానాలుగల ఎంట్రీలు ఒకటికన్నా ఎక్కువ వచ్చినట్టయితే, నా అభిమాన హీరో వివరణ ఆధారంగా విజేతలు ఎంపిక చేయబడతారు.
3. న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం.
4. ఈ విషయంగా ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుపబడవు.
5. విజేతలకు విషయాన్ని పోస్టుద్వారా తెలియజేస్తాము.



FIRST COPY FOR THE FIRST CITIZEN



April 10, 2003, was a red-letter day for **Chandamama**, when the First copy of the first issue of ***Junior Chandamama*** was presented to His Excellency **Dr. A.P.J. Abdul Kalam**, President of India, who has endeared himself as a trusted friend of the children of India. He graciously accepted the magazine from the publishers who had called on him that evening. He was very appreciative of the publication and blessed the bold venture, launched after providing healthy reading for children for 56 years.



ఆత్రగాడి ఈత

చాలాపురిలో నివసించే కోదండానికి, గబ ఆత్రగాడన్న పేరున్నది. అతడు ఏ పనీ ఆచితూచి ఆలోచించి చేసేవాడు కాదు. అంతా ఒకే వేగిరపాటు. అనుకున్నది క్షణాలమీద జరిగిపోవాలన్న మనస్తత్వం అతడిది.


కోదండం కూతురి అత్తవారి ఊరు, నది అవతలి ఒడ్డున వున్న సుగంధపురి. ఒకసారి కోదండం, చాలాపురిలో మాత్రమే లభించే కొన్ని సరుకులు, తన కూతురుకు అత్యవసరంగా అందించవలసి వచ్చింది. అతడు సరుకులన్నీ మూటగట్టుకుని నది ఒడ్డుకు చేరేసరికి, ఐదారు ఫర్లాంగుల దూరంలో, ప్రయాణీకులతో నావ కిక్కిరిసి సాగడం కంటబడింది.

ఇప్పటికిప్పుడు ఈ నావలో వెళ్ళకపోతే, మూటలో వున్న కొన్ని సరుకులు పాడైపోవచ్చు. ఎలాగైనా ఈ నావలోనే వెళ్ళాలనుకుంటూ –కోదండం తను కట్టుకున్న పంచెనూ, చొక్కానూ విప్పి, తలగుడ్డతో సహా మూటకు కట్టి, మూటను తలపైపెట్టుకుని, ఆదరాబాదరా నదిలో దిగి నావకేసి ఈదుకుపోసాగాడు. అయితే, అతడి దృష్టి అంతా పైన, మూట జారి నీళ్ళల్లో పడిపోకుండా చూసుకోవాలనే!

తీరా అతడు నావమీదికి వెళ్ళి, తలపైనుంచి మూటను దించి ఒగర్చుస్తూ పక్కనేవున్న బల్లపైన కూర్చునేసరికి, అతడి ఎదురింటి కామేశం ఆశ్చర్యంగా, ''ఎందుకంత ఆత్రపడి ఈదుకుంటూ వచ్చి నావ ఎక్కావు కోదండం? నావ ఒడ్డుకే వస్తున్నదిగదా! ఒడ్డున ప్రయాణీకులు కూడా అంతగా లేరు. సుగంధపురి వెళ్ళడానికి నీకు తప్పక చోటు దొరికేది,'' అన్నాడు.

హడావుడిగా తాను అంత శ్రమపడి ఎక్కింది చాలాపురికి తిరిగివస్తున్న నావ అనే సంగతి కోదండానికి అప్పటికి అర్థమయింది.

–కొసే నాగవెంకట ఆంజనేయులు





మహాదేవుడి దీవెన!


శివపురం గ్రామాధికారి నాగేశ్వరుడు దుష్టుడు. ఆయన అధికారంలో గ్రామస్థులు చాలా ఇక్కట్లు పడుతున్నారు. నాగేశ్వరుడి అక్రమాల గురించి రాజుకు తెలియపరచాలని కొందరనుకున్నారు. కానీ అతడు ఏటా రాణిగారికి అపురూపమైన కానుకలు పంపుతూంటాడు. ఈ కారణంవల్ల గ్రామస్థులు, తమ గ్రామాధికారికి ఆస్థానంలో పలుకుబడి ఉండవచ్చని భయపడ్డారు.

ఇలాంటి సమయంలో, ఆ గ్రామంలోని ఒక సామాన్య కుటుంబీకుడి ఇంటికి భద్రుడనే బంధువొచ్చాడు. ఆయన గ్రామ పరిస్థితి చూసి, "పట్నంలో మహాదేవుడనే పండితుడున్నాడు. ఆయన ఉత్తముడు; మంచి వాక్శుద్ధి కలవాడు. ఆయనను గ్రామానికి ఆహ్వానించండి. తప్పక మేలు జరుగుతుంది," అని సలహా ఇచ్చాడు.

గ్రామస్థులందరూ ఒకటై చిత్రాక్షుడనే వాడిని పంపి మహాదేవుణ్ణి తమ గ్రామం రప్పించుకున్నారు. ఆయన చిత్రాక్షుడి ఇంటనే బసచేశాడు. మహాదేవుడు ఏకాకి. ఆయన ప్రతిరోజూ సాయంత్రం గ్రామస్థులకు పురాణం చదివి వినిపించేవాడు. నీతి బోధలు చేసేవాడు. ముఖ్యంగా ఆయన, "చెట్టు నుంచి మనం కోసిన ఫలానికి, ఒక పక్క కుళ్ళు ఉన్నదనుకోండి, ఆ కుళ్ళు తింటే మనకు ఆరోగ్యం చెడుతుంది. మంచి భాగాన్ని తింటే ఆకలి తీరి మనసుకు తృప్తి కలుగుతుంది. ఎదుటి మనిషి విషయంలోనూ మనం అలాగే ఉండాలి. అతడిలోని మంచిని మాత్రమే గ్రహించి మనం మసలాలి. చెడు గురించి పట్టించుకోకూడదు," అని చెబుతూండేవాడు.

ఈ మాటలు గ్రామస్థులపైన బాగా పని చేశాయి. వారిలో సామరస్యం పెరిగి ఒకరికొకరు చేదోడు వాదోడుగా ఉంటూ పరస్పరం ప్రయోజనం పొందసాగారు. అంతేకాదు, నాగేశ్వరుడు చేసే దుష్టకార్యాల గురించి ఎవరూ ప్రస్తావించేవారే కాదు. ఆ విధంగా మహాదేవుడి రాక, నాగేశ్వరుడికి కూడా మేలు చేసింది.

శ్రీరామ కమల్



ఒకనాడు, మహీదేవుడుంటున్న చిత్రాక్షుడి ఇంటి ఆవు నాగేశుడి పొలంలో మేసిందట. అందుకని ఆయన ఆ ఆవును తన గోశాలలో కట్టించి, నూరు వరహాలు జరిమానాగా కట్టాల్సిందిగా, చిత్రాక్షుడికి కబురంపాడు.

"ఆవు ఖరీదే నూరు వరహాలుండదు. మేత ఖర్చు భరిస్తాను," అని చిత్రాక్షుడు వెళ్ళి నాగేశుడికి మనవిచేసుకున్నాడు. అయితే, నాగేశుడు, "రెండు రోజుల్లో నువ్వు నూరు వరహాలూ జరిమానా కట్టకపోతే, రోజుకు పది కొరడా దెబ్బల శిక్షనైనా అనుభవించు, లేదా గ్రామం విడిచి వెళ్ళిపో!" అన్నాడు.

చిత్రాక్షుడు లబోదిబోమన్నాడు. విషయం మహీదేవుడికి తెలిసి, "విచారించకు, నాయనా! న్యాయం నీపక్షాన ఉంటే దేవుడే నీకు ధనసాయం చేస్తాడు," అన్నాడు.

ఆ సాయంత్రం చిత్రాక్షుడు పెరట్లో మొక్కలకు పాదులు తవ్వుతూ ఉంటే ఖంగుమని చప్పుడైంది. ఏమిటా అని చూస్తే, అక్కడ ఒక చిన్న రాగిబిందె దొరికింది. బిందె నిండా వరహాలున్నాయి. అందులోంచి వంద వరహాలు తీసి గ్రామాధికారి నాగేశుడికి జరిమానా కింద కట్టి, తన ఆవును ఇంటికి తోలుకు వచ్చాడు, చిత్రాక్షుడు.

చిత్రాక్షుడికి అంత తొందరగా డబ్బెలా దొరికిందా అని ఆరా తీసిన నాగేశుడికి, అసలు విషయం తెలిసింది. ఆయన వెంటనే, "నిధులేవి దొరికినా, అవి రాజుగారివి. రాజధనాన్ని రాజప్రతినిధి అయిన గ్రామాధికారికి అప్పజెప్పాలి. అందులోని డబ్బును వాడుకుని ఉంటే, వడ్డీతో గ్రామాధికారికి బాకీ చెల్లించాలి," అంటూ చిత్రాక్షుడికి కబురు పంపాడు.

ఇది విని మహీదేవుడు, చిత్రాక్షుడితో, "కంగారుపడకు, నాయనా! నీకు దొరికిన రాగిబిందెలో మంత్రగవ్వలున్నాయనీ, ధనం లేదనీ గ్రామాధికారికి విన్నవించుకో. భగవదనుగ్రహం ఉంటే, ఆయన వచ్చి చూసినప్పుడు మంత్రగవ్వలే కనిపిస్తాయి!" అన్నాడు.

చిత్రాక్షుడలాగే చేశాడు. తర్వాత అంతా మహీదేవుడు చెప్పినట్టే జరిగింది.

కొద్దిరోజులు గడిచాక, చిత్రాక్షుడి పొరుగింటివాడైన వీరయ్యకొక కష్టం వచ్చింది. వీరయ్య చెల్లెలు చెప్పుకోదగ్గ అందగత్తె. ఆమెను నాగేశుడు, తన కొడుక్కిచ్చి పెళ్ళి చేయమన్నాడు. నాగేశుడి కొడుకు కురూపి మాత్రమే కాక తండ్రికన్న దుష్టుడు. ఏం చేయాలో పాలుపోక వీరయ్య, మహీదేవుడి వద్దకు వచ్చాడు. ఆయన అతడితో, "దిగులు పడకు, నాయనా! నీ చెల్లెలికి మంచి సంబంధం కుదురుతుంది," అని దీవించాడు.



ఆ మర్నాడే వీరయ్య ఇంటికి రాజధాని నుంచి కొందరు పెద్దమనుషులు వచ్చారు. రాజు కొలువులో పనిచేస్తున్న చంద్రుడనే వాడికి, వీరయ్య చెల్లెల్ని అడిగారు. చంద్రుడు, రాజుకు విశ్వాసపాత్రుడు. అందువల్ల, నాగేశుడు, ఈ విషయంలో కలగజేసుకునేందుకు భయపడ్డాడు. వీరయ్య చెల్లెలికి పెళ్ళి నిశ్చయమై తీరిపోయింది.

మహదేవుడికి వాక్శుద్ధి ఉన్నదనీ, ఆయన దీవెనలు ఫలిస్తాయనీ గ్రామంలో బాగా ప్రచారమైంది. గ్రామస్థులందరూ ఆయనకు తమ కష్టాలు చెప్పుకుని, ఆయన దీవెనలతో ప్రయోజనం పొందసాగారు.

క్రమంగా ఇది గ్రామాధికారి నాగేశుడికి తెలిసింది. ఆయన తనే స్వయంగా మహదేవుణ్ణి కలుసుకుని, "తమరు మహానుభావులు. తమరి రాకతో గ్రామం పావనమైంది. అందరినీ దీవిస్తున్నారు. నన్ను కూడా తమరు దీవించాలని మనవి," అన్నాడు.

మహదేవుడు గంభీరంగా ముఖం పెట్టి, "నా దీవెనలు ఒకరు కోరినందువల్ల నేనివ్వడం లేదు. భగవంతుడు చెప్పాడని నేను, ఆయన చెప్పినవిధంగా దీవిస్తున్నాను. నీ విషయంలో భగవంతుడు నాకేమీ చెప్పడం లేదు. నేను అసహాయుణ్ణి," అన్నాడు.

"మీకు నన్ను దీవించడం ఇష్టం లేదులా ఉంది. భగవంతుడిచేత చెప్పించలేనుగాని, భగవంతుడిలాంటి రాజుచేత నీకు దీవించమని చెప్పిస్తాను. అప్పుడెలా తప్పించుకుంటావో చూస్తాను," అంటూ నాగేశుడు అక్కడి నుంచి వెళ్ళిపోయాడు.

ఇది తెలిసి శివపురం గ్రామస్థులందరూ మహదేవుడి వద్దకు వచ్చి, "అయ్యా! నాగేశుడిప్పుడు రాజును ఒప్పించినా ఒప్పించగలడు. తమరాయన్ను దీవించకూడదు. దీవిస్తే మరింత బలవంతుడై ఇంకా ప్రజలను వేధిస్తాడు. తమకు వాక్శుద్ధి ఉంది. తమరాయన్ను శపించాలి!" అని కోరారు.

మహదేవుడు నవ్వి, "మారణాయుధాన్నైనా శాంతిస్థాపనకే తప్ప హింసకు వాడకూడదు. నేను నా వాక్శుద్ధిని దీవెనలకే తప్ప, శాపాలకు ప్రయోజనం కానివ్వను. మీరు భయపడకండి. అనర్హుడికి దీవెనలే శాపాలవుతాయి!" అన్నాడు.

శివపురం గ్రామంలో ఉన్న మహాదేవుణ్ణి గురించి రాజుకు, ఆస్థాన ఉద్యోగుల ద్వారా అప్పుడప్పుడూ కొంత సమాచారం అందుతూ ఉండేది. ఆయన తననెలా దీవిస్తాడో తెలుసుకోవాలన్న కుతూహలం కలిగి, రాజు తను శివపురం వస్తున్నట్లు గ్రామాధికారి నాగేశుడికి వర్తమానం పంపాడు.

ఆ తర్వాత వారం రోజులకు శివమఠంలో, రాజుగారి రాక సందర్భంగా పెద్ద సభ జరిగింది. సభకు గ్రామస్థులందరూ వచ్చారు. అక్కడ నాగేశుడు, మహదేవుణ్ణి సగౌరవంగా సత్కరించి, "మహానుభావా! తమ దీవెనకు తిరుగుండదని గ్రామస్థులంతా అంటున్నారు. కాబట్టి నాకూ, ప్రభువువారికి కూడా, ఈ సభాముఖంగా తమ దీవెనలు కోరుతున్నాం," అన్నాడు.

మహదేవుడు, రాజుకు వినయంగా నమస్కరించి, "ప్రభూ! ఉన్నతపదవులలో ఉన్నవారికి, వారు చేసే సత్కార్యాలే దీవెనలు. ఇతరులకు మేలు చేయగలవారు దీవెనలందించాలి గానీ, దీవెనలు కోరడం అంత సబబు కాదు," అన్నాడు.

రాజుకు ముఖం ఎర్రబడగా, "తమరి దీవెనలు కోరుతున్నాను. సబబు గురించి అనకుండా, దీవించేదీ లేనిదీ చెప్పండి," అన్నాడు.

మహదేవుడు వెంటనే, "నా దీవెనపై తమకున్న అపారమైన నమ్మకానికి కృతజ్ఞతలు. కానీ ఒకోసారి కొందరికి దీవెనలే శాపాలు కాగలవు. నాగేశుడు అందుకు సిద్ధంగా ఉంటే, నేనతణ్ణి దీవించడానికి అభ్యంతరం చెప్పను," అన్నాడు.


"నేను సిద్ధమే!" అన్నాడు నాగేశుడు, ఏమాత్రమూ తటపటాయించకుండా.

"అయితే, వినండి! నాగేశుడు గ్రామస్థులందరికీ చేసినదానికి రెండు రెట్లు ఫలితం పొందాలని దీవిస్తున్నాను," అన్నాడు మహదేవుడు.

ఇది వింటూనే నాగేశుడి ముఖం పాలిపోయింది. మహదేవుడి దీవెన తిరుగులేనిదని తెలియడంవల్ల, ఆయన వెంటనే, "ప్రభూ! నన్ను మన్నించండి. నాకు మహదేవుడి దీవెన వద్దు. ఆ దీవెనను ఉపసంహరించుకోవలసిందిగా చెప్పండి," అన్నాడు.

ఈ మాటలతో, నాగేశుడి గురించిన రహస్యం గ్రహించేందుకు రాజుకు ఎంతోసేపు పట్టలేదు. ఆయన అప్పటికప్పుడే నాగేశుడిని గ్రామాధికారి పదవిలోంచి తొలగించి, "ఇలాంటి దుష్టుణ్ణి గ్రామాధికారిని చేసిన నాకు కూడా, తమ దీవెన శాపమే కాగలదు. ఉన్నత పదవులలో ఉన్నవారికి, వారు చేసిన సత్కార్యాలే దీవెనలన్నమాట అక్షరాలా నిజం. కాబట్టి, నేనిక తమ దీవెనలు కోరను. ఈరోజు నుంచీ తమరే, ఈ శివమఠానికి గ్రామాధికారిగా ఉంటూ, గ్రామస్థులను తమ పాలనతోనూ దీవిస్తూండగలరు!" అని చెప్పాడు.





మాయాసరోవరం

17

[నరభక్షక జాతివాళ్ళకు, మాయాసరోవరేశ్వరుడు దొరికిన సమయంలో, అక్కడికి సిద్ధసాధకుడు వచ్చాడు. ఆపదలో ఉన్న తన యజమానిని రక్షించబోయిన మకరకేతు, సాధకుడి బంటుల్ను, జలపక రాక్షసుణ్ణి బలంగా గాయపరిచాడు. నరభక్షకులు వాళ్ళను పట్టబోయే సరికి, అందరూ ఏకమై వాళ్ళమీద తిరగబడ్డారు. అంతలో కొందరు అశ్వికులు అక్కడికి వచ్చారు. తరవాత—]

సిద్ధసాధకుడు పదునైన శూలాన్ని తన గుండెలకు ఆనించగానే, మాయాసరోవరేశ్వరుడు భయంతో కంపించిపోతూ, "ఇది అన్యాయం! వీరుడైనవాడెవడూ శత్రువును ఆదమరిచి ఉండగా చంపేందుకు ప్రయత్నించడు," అన్నాడు.

ఆ వెంటనే సిద్ధసాధకుడు శూలాన్ని చప్పున నేలకు ఆనించి, "నేను వీరుల్లోనూ, వీరాధివీరుణ్ణి! ఏదీ కత్తి దుయ్యి, ఆలస్యం ఎందుకు? ఈ క్షణమే నీ బలదర్పాలేపాటివో చూస్తాను," అన్నాడు.

మాయాసరోవరేశ్వరుడు కత్తి దూయబోయినవాడల్లా ఆగి, మకరకేతు కేసి చూశాడు. అంతలో అశ్వికుల నాయకుడు వచ్చి గుర్రం దిగాడు. సిద్ధసాధకుడు కోపంగా అతడికేసి చూస్తూ, "ఎవరు నువ్వు? మా తగాదాల్లో నీకేం పని?" అని అడిగాడు.

అశ్వికుల నాయకుడు ఆ ప్రశ్నకు జవాబుగా నవ్వబోయినవాడల్లా, నరవానరాన్నీ, ఏనుగు జలగ్రహాన్నీ చూసి కొంచెం బెదురుకుని, "నేనెవరినో, ఇంతకు ముందే, నే చేసిన హెచ్చరికవల్ల నీకు అర్థమైవుండాలి?" అన్నాడు.



"ఆ హెచ్చరికేదో నేను సరిగా వినలేదు. నేను, నా శత్రువైన ఈ సిరోవరం పిశాచిని పారిపోకుండా చూసే ప్రయత్నంలో ఉన్నాను. ఇప్పుడు మరోసారి అడుగుతున్నాను. ఈ గుర్రాలనో, కంచరగాడిదలనో ఎక్కి, మా మధ్యకు వచ్చిన నువ్వెవరివి?" అన్నాడు సిద్ధసాధకుడు.

ఆ ప్రశ్నకు అశ్వికుల నాయకుడు వెంటనే జవాబు చెప్పకుండా సాధకుణ్ణి నిలువెల్లా ఒకసారి పరీక్షగా చూసి, "ఆ, నువ్వా! నువ్వు సిద్ధసాధకుడివి కాదా? కొన్నాళ్ళకిందట హిరణ్యపురంలో, కాటికాపరిని తల నరికిన నేరానికి, మరొకరితోపాటు నువ్వు, రాజుగారి దగ్గరకు, తీసుకుపోబడ్డావు అవునా?" అన్నాడు.

"నేనెవరైనదీ నీకు తెలిసింది, నువ్వెవరో గుర్తుకొచ్చిందిగాని, పేరు మాత్రం తెలియటంలేదు," అన్నాడు సిద్ధసాధకుడు.

"నా పేరు వీరునందుడు. అపహరించుకుపోబడ్డ కనకరాజుగారి కుమార్తెనీ, కుమార్తైనా వెతికి తెచ్చేందుకు నిన్ను వెంటబెట్టుకుని బయలుదేరిన జయశీలుడెక్కడ?" అన్నాడు వీరునందుడు.

"ఆ జయశీలుడు హంసలరథంలో, ఆకాశంలో ఎక్కడో ఎగురుతూ ఉంటాడు. సరే, నువ్వు కాస్త పక్కకు తప్పుకో. వీరుడిలాగా ప్రగల్భాలు పలికే ఈ భీరువైన నీటిమనిషి అంతం చూడాలి ముందు," అంటూ సిద్ధసాధకుడు శూలాన్ని పైకెత్తాడు.


"ఇక్కడ రక్తపాతాన్ని నేను సహించను!" అంటూ వీరునందుడు, అశ్వికులను ముందుకు రావలసిందిగా హెచ్చరించాడు.

అశ్వికులు కత్తులెత్తిపట్టుకుని తనను సమీపించేంతలో సిద్ధసాధకుడు చుట్టూ ఓమారు కలయచూసి, వీరునందుడితో, "మన చుట్టూ కొన్నాళ్ళుగా తిండిలేక ఆకలితో నకనకలాడుతున్న నరభక్షకులున్నారు. కావాలంటే క్షణాలమీద నిన్నూ, నీతోటి అశ్వికులనూ కాలరాయగలను. కాని, అందువల్ల నరభక్షకులకు తప్ప మరెవరికీ మేలు కలగదు," అన్నాడు.

"మేలూ, కీడుల సంగతి నాకనవసరం. ఇక్కడికి దాపులనే కనకరాజుగారు విడిది చేసి ఉన్నారు. అందరూ అక్కడికి రండి," అన్నాడు వీరునందుడు.

సాధకుడు కళ్ళెర్రచేసి, వీరునందుడికేసి చూస్తూ, "ఇది ఆజ్ఞా? విన్నపమా? నేనీ భూప్రపంచంలో ఒక్క మహాకాళుడి ఆజ్ఞ తప్ప, మరెవరి ఆజ్ఞలనూ పాటించను," అన్నాడు.

తన యజమాని కొత్తగా వచ్చిన అశ్వికులపైకోపగించి ఉన్నాడని గ్రహించిన జలవకరాక్షసుడు, రాతిగదను భుజంమీద



పెట్టుకుని, గట్టిగా ఒకసారి నేలను కాళ్ళతో తాటించి, పెద్దగా హుంకరించాడు. నరవానరం జబ్బలు చరుస్తూ, అరణ్యం ప్రతిధ్వనించేలా బొబ్బరించింది. ఆ వికృతాకారాలనూ, అవి చేసే వికటాట్టహాసాలనూ చూసి ఒక అశ్వికుడి గుర్రం బెదిరి, చప్పున వెనక కాళ్ళ మీద నిలబడి, రౌతు కింద పడగానే దూరంగా పారిపోయింది.

ఇదంతా చూసి భయకంపితుడైపోయిన వీరసేనుడు, సిద్ధసాధకుడితో, "అయ్యా, మీరు కూడా నాలాగే హిరణ్యమిత్ర పౌరులు. మహారాజుగారిని దర్శించేందుకు, ఎందుకు రాకూడదు?" అన్నాడు తలవంచి నమస్కరిస్తూ.


ఆ మాటలకు సిద్ధసాధకుడు పరమానందపడిపోతూ, "అలా అన్నావ, బావుంది! రాజుగారి దగ్గరకు వస్తున్నాను పద. ఈ నరభక్షకుల్నీ, సరోవరం దుర్మార్గులిద్దర్నీ కూడా, ఆయన దగ్గరకు పట్టుకుపోవాలి," అని చుట్టూ చూసి, మాయా సరోవరేశ్వరుడూ, మకరకేతూ కనబడకపోయే సరికి అదిరిపడి, "ఏరీ, ఆ దుష్టులు? ఏమయ్యారు?" అన్నాడు.

ఆ వెంటనే నరభక్షకులంతా ఒక్కసారిగా పొట్టలు చెక్కలయ్యేలా నవ్వారు. వాళ్ళ నాయకుడు బెబ్బులిదొరా, ముసిలి గణాచారీ ముందుకు వచ్చి, సిద్ధసాధకుడితో, "స్వామీ, ఈ గుర్రాలవాళ్ళూ తగూలాడుతున్న అదను చూసి వాళ్ళిద్దరూ చల్లగా చెట్లలోకి పరిగెత్తారు. వాళ్ళు అరణ్యదేవర పంపిన ఆహారం! పట్టుకునేందుకు మా జాతివాళ్ళు వాళ్ళ వెనకగా వెళ్ళారు," అన్నారు.

"వాళ్ళు పారిపోతున్న సంగతి నాకెందుకు చెప్పలేదు? వాళ్ళు ప్రాణాలతో దొరికేవరకూ మీ ఇద్దరూ మాకు బందీలు," అని సిద్ధసాధకుడు, జలవృకరాక్షసుడితో, "జలవృకభటా! వీళ్ళిద్దర్నీ పట్టుకుపోయి, ఒక గుర్రం మీద వేసి, తాళ్ళతో బిగించు," అన్నాడు.

జలవృకరాక్షసుడు మెరుపులా పోయి బెబ్బులిదొరనూ, ముసిలి గణాచారినీ పట్టుకొని, ఒక గుర్రం మీద నుంచి రౌతు దిగే లోపలే వాణ్ణి మోచేతి దెబ్బతో దూరంగా పడేట్టు కొట్టి, వాళ్ళను దాని వీపు మీద బిగించి కట్టాడు.

ఆ పని ముగిసినాక సిద్ధసాధకుడు, వీరసేనుడితో, "ఇక నువ్వు ముందుండి దారి తియ్యి, కనకాక్షరాజుగారి దర్శనం చేసుకుందాం," అని నరవానరాన్ని అదిలించి, తమ నాయకులను బంధించిన వాళ్ళను, ఏం చేయటమా అని తమలో తాము తర్కించుకుంటున్న నరభక్షకులతో, "ఒరే, మమ్మల్ని తినేసే, దుష్ట మానవుల్లారా! మీ వాళ్ళు వెతకబోయిన సరోవరంపక్షిగాడికి గాని, వాడి



బంటుల్ను నమ్ము సిలిముఖంవాడికి గాని, మీరు ఏమాత్రం హానికలిగించినా, మీ నాయకుణ్ణీ గణాచారినీ ముందు నరవానరానికి మేతగా వేసి, తరవాత మిమ్మల్ని క్రూరమృగాల కింద వేటాడతాను, జాగ్రత్త!'' అన్నాడు శూలాన్ని ఝుళిపిస్తూ.

నరభక్షకులు నోరు మెదపలేదు. వాళ్ళు ముఖాలు దీనంగా పెట్టి, తమ నాయకుడికేసి గణాచారికేసి చూడసాగారు. ఇక వాళ్ళిద్దరూ గ్రరం మీద గిలగిల కొట్టుకుంటూ, ''అరణ్యదేవరో, మాకు ఈ మనుషుల్ని ఆహారంగా పంపి, మా ప్రాణాల మీదికి తెచ్చావు, రక్షించు!'' అంటూ అరవసాగారు.

ఆశ్వికనాయకుడు తన అనుచరుల్ని రాజు కనకాక్షుడు విడిదిచేసిన ప్రాంతానికి బయలుదేరమన్నాడు. వాళ్ళకు వెనకగా నరవానరం మీద సిద్ధసాధకుడు కదిలాడు. అదే సమయంలో అరణ్యంలో మరొక ప్రాంతాన హింసిల రథంలో పోతున్న జయశీలుడూ, అతడి మిత్రులకు హఠాత్తుగా ఒకచోట పులిచేత తరమబడుతున్న ఒక యువతి కనిపించింది. ఆమె పులికి దొరకకుండా చెట్లబోదెల చుట్టూ గిరికీలు కొడుతూ, మధ్య మధ్య అందుబాటులో వున్న చెట్టుకొమ్మలను పట్టుకుని, పైకిపోయి ప్రాణరక్షణ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నది.

హింసిలరథంలో మూడి, కింది అరణ్యాన్ని పరీక్షగా చూస్తున్న వైద్యదేవుడని పిలవబడే దేవశర్మకు ముందుగా, ఈ దృశ్యం కంటబడింది. అతడొక క్షణకాలం భయాశ్చర్యాలతో కంపించిపోయి, పక్కన వున్న జయశీలుణ్ణి భుజం పట్టుకు లాగి, ''జయశీలా, పులి తరుముతున్న ఆ స్త్రీని చూశావా? ఆమె కాంచనమాల - మాయాసిరోవరేశ్వరుడి బంట్లు అపహరించుకుపోయిన, కనకాక్ష రాజుగారి కుమార్తె! ఇప్పుడేం చేయటం?'' అన్నాడు.

జయశీలుడు, దేవశర్మ చెప్పిన అరణ్యప్రదేశాన్ని చూస్తూనే రథంలో లేచి నిలబడి, రథాన్ని తోలుతున్నవాడితో, ''ఒరే, రథాన్ని వెంటనే కిందికి దించు!'' అన్నాడు.

అంగరక్షకుడు తలవంచి దిగువనున్న మహావృక్షాలను చూసి, ''అయ్యా, ఇక్కడ రథాన్ని దింపటం సాధ్యపడదు. మరికొంచెం దూరం పోయి, చెట్టూ చేమా లేని ఆ కనబడే ఖాళీప్రదేశంలో రథాన్ని దింపుతాను,'' అన్నాడు.


ఆ మాటలకు జయశీలుడు కోపంగా, ''ఒరే, మతిమాలినవాడా! నువ్వా రథాన్ని అక్కడ దించేలోపల రాజకుమార్తె పులికి ఆహారం అయిపోతుంది. చప్పిన రథాన్ని కాస్త కిందికి నడుపు, నేను ఏ చెట్టు కొమ్మల్లోనో

దూకి, ఆమెను కాపాడేందుకు ప్రయత్ని స్తాను," అన్నాడు.

అంగరక్షకుడు హింసిల మెడలకున్న తాళ్ళను కిందికి లాగాడు. అవి చెట్ల చివారు కొమ్మల సమీపానికి రథాన్ని లాగినై. వెంటనే జయశీలుడు రథంలో నుంచి కిందికి దూకుతూనే, రెండు చేతులతో ఒక చెట్టుకొమ్మను వడిసి పట్టుకున్నాడు. కాని, అది అతడి బరువుకు ఫెళఫెళమంటూ విరిగి, నలభై యాభై అడుగుల ఎత్తునుంచి, అతడితో పాటు కిందపడింది.

చెట్టుకొమ్మ నేలను తాకే లోపలే జయశీలుడు ఒడుపుగా ఒక పిల్లటీకొట్టి, తాను వేగంగా నేలమీద పడి కాళ్ళూ, చేతులూ విరగగొట్టుకోకుండా, తనను తాను కాపాడుకున్నాడు. ఆ సమయంలో కాంచనమాలను వెంటబడి తరుముతున్న పులి, కొమ్మ విరిగి పడిన శబ్దానికి అదిరిపడి, వెనక్కు తిరిగి చూసింది. అది అవకాశంగా తీసుకుని కాంచనమాల దాపుల అందిన ఒకచెట్టుకొమ్మను పట్టుకుని, పైకి పాకసాగింది. కాని, పులి అంతలోనే పెద్దగా గాండ్రించి, ఆమెకేసి పరిగెత్తబోయి, ఛెంగున పైకెగరబోయేంతలో, కత్తి దూసుందుకూడా వ్యవధిలేని జయశీలుడు ఒక్క ఉరుకున పోయి, దాని వెనక కాళ్ళు రెండూ పట్టుకుని, బలంగా గుంజి దూరంగా విసిరివేశాడు.

కాంచనమాల చెట్టుకొమ్మల్లో చేతులకు సరిఅయిన పట్టు దొరకక, గాలికి ఊగుతున్న కొమ్మలతోపాటు అటూ ఇటూ ఊగుతూ, "అయ్యా, సమయానికి వచ్చి నన్ను పులిబారి నుంచి రక్షించారు, కృతజ్ఞురాలిని!" అన్నది.



జయశీలుడు ఆమె సౌందర్యానికి అచ్చెరువు చెందాడు. తను ఎంతో కాలంగా ఎన్నో శ్రమలకోర్చి, ప్రాణాపాయ పరిస్థితుల నుంచి బయటపడి– ఎలాగైతేనేం కనకాక్షరాజుగారి కుమార్తె కాంచనమాలను రక్షించగలిగాడు. ఈమె అన్న అయిన కాంచనవర్మ ఏమైనట్టు?

"నీపేరు కాంచనమాల! నువ్వేదేశపు రాజకుమార్తెవో కూడా నాకు తెలుసు. మీ అన్న కాంచనవర్మ ఎక్కడ? హంసిలరథం మీదినుంచి అరణ్యమధ్యంలో కిందపడి, ఏ విధంగా ప్రాణాలు కాపాడుకోగలిగాము?" అని అడిగాడు జయశీలుడు.

జయశీలుడు ఇలా మాట్లాడుతున్న సమయంలో కాంచనమాల చెట్టుకొమ్మల లోంచి నేలమీదికి దిగి, అందగాడూ, ధైర్యశాలీ అయిన ఈ యువకుడికి తనపేరు ఎలా తెలుసునా అని ఆశ్చర్యపోతూ, "అయ్యా, నేను హంసిలరథం మీది నుంచి, అదృష్టవశాత్తూ ఒక వాగు నీటిలో పడటంవల్ల, బతికి

పోయూ న్రు . నాతోపాటు రథంలో ఉన్న సిరోపరే శ్వర్రు ఢ్రూ , ఆయు న రథం తోలేవాఢ్రూ బహ్రు శా ఈ అరణ్యంలో ఎక్కడో, నాలాగే ప్రాణాలతోనే వుండి వుంటారు. ఇక నా సోదరుడైన కాంచన వర్మ, అతడు వూ యూ సిరోపరంలోని భవనం లోనే ఉన్నాఢ్రు ," అన్నది.

"వూ యూ సిరోపరేశ్వర్రు ణ్ణి గు రించి నాకు కొంతతెలు న్రు . అతడొకమహాసిర్పనఖ్యు ఢ్రు , సిర్పస్విర్రు ఢ్ర అనేవాళ్ళేకాక, వ్ర రొక వ్రు ఖ్యు త్ర కూడా నాకు పిరిచయ్రు ం అయ్యూ య్రు . వూ యూ సిరోపరం న్రు ంచి నీ అన్నన్రు కూడా బంధవిమ్రు క్తుణ్ణి చెయ్యాలి. అక్కడికి వెళ్ళే వూ ర్గం నీకు తెలుసు ఉంటు ంది. వ్రు ంధు వ్రు నం ఈ దామిూ వ్రు ంచి అవకాశం. తావు రకాళ్ళ తాఢ్రు న్రు అతడి లసేవున్న నా మిత్రుడైన సిద్ధసాధకుణ్ణి కలు న్రు కోవాలి," అన్నాఢ్రు జయ్రు శీలు ఢ్రు .

కాంచనవూ ల అతడితోపాటు కదలబో య్రే ంతలో,అప్పటివరకూ జయ్రు శీలు డిదెబ్బకు నఢ్రు ం విరిగి న్రి పిహ కోల్పోయ్రు న పెద్దపులి, చప్పినతలఎత్తి కోరలు చాచి, పెద్దగాగాండ్రించి, వాళ్ళకేసి ఢూ కేంధ్రు కు లేచి నిలబడబోయ్రు , దభీవు ంటూ తిరిగి నేలమీ ద పిడింది.


"ఎంత క్రూరమృగమైనా, గాయ్రు పడిన దాన్ని బాధలో వదిలిపోకూడదు . ఇప్పుడే దీని తల నర్రు కుతాను ," అంటూ జయ్రు శీలు ఢ్రు పులికేసి నడిచాఢ్రు .


"ఇదెంతటి భయంకరమైన పులి! వీ ర్రు రావటం కొంచెం ఆలస్యం అయ్రు తే, నన్ను గొంతు కొరికి చంపీ, తిని మూడేది!" అంటూ కాంచనమాల, జయశీలుడి వెంట పులిని సిమ్రు పించింది.

అప్పటివరకూ పక్కనేవున్న గుబురు చెట్ల చాటు న జలగ్రహిం వీ ద మాడి ఇదంతా చూ స్తున్న వూ యూ సిరోపరేశ్వర్రు ఢ్రు ,తల తిప్పి, పిక్కనే గ్ర క్రం వీ ద ఉన్న వ్రు కరకేత్రు తో, 'ఈ జయ్రు శీలు డనేవాణ్ణి బంధించటానికి ఇదే వ్రు ంచి అవకాశం. తావు రకాళ్ళ తాఢ్రు న్రు అతడి కంఠానికేసి విసిరి, పిట్టుకో," అన్నాఢ్రు .

"ప్రిభూ ,ఈ జయ్రు శీలు ఢ్రు వ్ర హాసిత్ర్వుఢ్రు . అతడితో విరోధం వ్రు నకు ే వ్రు ం కాఢ్రు ," అంటూ వ్ర కరకేత్ర ఏఢ్రు ప్రు ఖం పెట్టాఢ్రు .

"ఛీ, పిరికిపిందా!"అంటూ వూ యూ సిరో పరేశ్వరుడు, మకరకేతు నుంచి బలమైన తాఢ్రు న్రు గ్ర ంజుకుని, జలగ్రహింతో కొంచెం మ్రు ంధ్రు కు వచ్చి, తాటి ఉచ్చును గాలిలో రెండు మూడుసార్లు గిరగిరా తిప్పి, జయశీ లు డి కంఠంకేసి విసిరాఢ్రు . -(ఇంకావుంది)






బేతాళ కథలు

ఆరోగ్య రహస్యం

పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్ళి, చెట్టుపైనుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే వక్షనంగా శ్మశానంకేసి నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, అర్ధరాత్రివేళ, ఈ శ్మశానంలో నువ్వు పడుతున్న ఇక్కట్లు చూస్తూంటే, ఇదంతా నీ కోసమా లేక పరులకోసమా అన్న సందేహం కలుగుతున్నది. ఒక్కొక్కసారి ఎంతో సాహసిం, దక్షతా ఉన్న వ్యక్తి అయినా, సాధించ దలచినది స్వప్రయోజనం కోసమే అయితే, ఏదో ఒక క్షణంలో విసుగు చెంది తన ప్రయత్నం మానుకోగలడు. కానీ, నీ పట్టుదల చూస్తూంటే పరిస్థితుల ప్రభావం వల్ల, ఏ పరాయి వాడికో



చేసిన వాగ్దానం కారణంగా, ఇన్ని ఇక్కట్లు అనుభవిస్తున్నావన్న సందేహం కలుగుతున్నది. అపాత్ర దానంలాగే, అపాత్రుడికి చేసే వాగ్దానం కూడా తప్పనిపించుకుంటుంది. ఇందుకు ఉదాహరణగా, పుష్కరుడు, విలాసుడు అనేవారి కథ చెబుతాను, శ్రమ తెలియకుండా, విను," అంటూ ఇలా చెప్పసాగాడు:


పుష్కరుడనేవాడికి రోజంతా రెక్కలు ముక్కలు చేసుకున్నా, నాలుగు వేళ్ళూ లోపలికి పోవడం కష్టంగా ఉండేది. ఎదుగూ బొదుగూ లేని తన జీవితం గురించి వాడు ఎంతో బాధపడేవాడు.

ఒక రోజున పుష్కరుడు, ఒక పెళ్ళివారింట్లో పనికి కుదిరాడు. బావిలోంచి నీళ్ళు తోడడం, వంటకు గిన్నెలు కడిగివ్వడం వాడి పని. రోజంతా అతిథులు వస్తూ పోతూ ఉన్నారు. వచ్చిన వారికి ఫలరసమో, ఫలహారమో, పిండివంటల విందు భోజనమో అందుతూనే ఉన్నాయి. రుచికరమైన వంటకాలు నాసికాపుటాలను తాకుతూ నోట్లో నీళ్ళూరిస్తుంటే, మధ్య మధ్య తనకూ తినడానికి అందుతూంటే, పుష్కరుడు రోజంతా ఎంతో ఉత్సాహంగా పనిచేశాడు.

వాడు వంటవాళ్ళను మెచ్చుకుని, "మీ వంటలు చాలాచాలా బాగున్నాయి. ప్రతిరోజూ మీకెక్కడో అక్కడ వంటపని వుంటూంటుంది కదా! నన్నూ మీతో తీసుకుని వెళుతూండండి. రోజూ నేను కూడా ఎంత పని చెప్పినా చేసి, తృప్తిగా భోంచేస్తాను. ఏమంటారు?" అని అడిగాడు.

ఈ మాటలకు వంటవాళ్ళు పెద్దగా నవ్వి, "నీ మహాభోజనప్రియుడిలాగున్నావు. కానీ నీ కోరిక మావల్ల తీరదు. ఎందుకంటే, మాకు అన్ని రోజులూ పని ఉండదు. అదీకాక, వంట పనులకు మా బృందం ఉండనే ఉంది. పై పనులకు ఏ ఇంటివాళ్ళు, ఆ ఇంటికి తెలిసిన వాళ్ళనే పనికి పెట్టుకుంటారు. మా ప్రమేయం ఉండదు. ఇలాంటి విందు భోజనం రోజూ చెయ్యాలనుకుంటే, ఏ గొప్పవారింట పుట్టవలసింది!" అన్నారు.

గొప్పవాళ్ళు రోజూ ఇలాంటి విందు భోజనం చేస్తారని తెలియగానే పుష్కరుడు చాలా ఆశ్చర్యపడ్డాడు. వాడి ఆశ్చర్యానికి వంటవాళ్ళు పెద్ద తెల్లబోయి, "నువ్వెప్పుడూ గొప్పవాళ్ళ ఇంట్లో పనిచెయ్యలేదా? వాళ్ళు ఇంట్లో కూడా పట్టు బట్టలే కడతారు. విందు భోజనం చేస్తారు. మెత్తటి పరుపుల మీద నిద్రపోతారు. అన్ని సుఖాలూ వాళ్ళవే," అంటూ మరిన్ని వివరాలు చెప్పాడు.



అవన్నీ వింటూ ంటే పిష్కొర్ఫ డికి తన జీవితం వృథా అనిపించింది. ఎలాగైనా తనూ గొప్పవాడినైపోవాలను కున్నాడు . అందు కని, ఆ ఊరి చివర వు ఠంలో వుండే సాధు మహా కలుసుకుని తన గోడు చెప్పుకున్నాడు.

సాధు మహాడి వ్మా టలకు నవ్వి, ''నాయ్ర నా! చెట్టు కదలకుండా నిలకడగా ఒక్కచోటునే మాడి తియ్య ్యటి ఫలాలనిస్తుంది. నదీవు తల్లి గలగలా పార్ర త్తూ దేశవు ంతా చ ట్టి తియ్య ్యటి జలాలనిస్తుంది. ఈ సి ష్టిలో ఎవరితరహా వారిది. దేనికీ ఎక్కువ తక్కువుల భేదం లేదు . వు వ్మా సి ఖాలను కుంటు న్నవన్నీ సి ఖాలు కామాకష్టాలను కుంటు న్నవన్నీ కష్టాలు కామా అర్ధు తే, ఒకటివూ త్రం నిజం. ఈ ప్రపంచంలో కష్టిపడకుండా ఎవరికీ తిండి దొరకదు . అది భగవంతు డు చేసిన ఏర్పాటు ,'' అంటూ హిత బోధ చేశాడు .

పిష్కొర్ఫ డి వు నసి ఈవూ టలకు ఏవూ త్రవూ వూ రలేదు . వాడు , సాధు మహాతో తనను ఇప్పటికిప్పుడే గొప్పవారింట పుట్టించవు ని పిదేపిదే వేడు కున్నాడు .


అప్పుడు సాధు మహాడికి ఒక వ్మూ లిక ఇచ్చి, ''పక్క ఊళ్ళో విలాసి డనే భాగ్యవంతు డు న్నాడు. ఆయనకు భార్య గతించి రెండు సంవత్సరాలవు ంది. ఇద్దరు కొడు కులు వ్యాపారాలకని విదేశాలకు వెళ్ళారు. చెల్లెలి వరసిప్పు న వూ రహిళాంధు వొకామె, ఆయన ఆలనా పాలనా చూ సి కుంటు న్నది. నీవాయ్ర న దగ్గరకు వెళ్ళు. ఇద్దరూ కలిసి ఒకేసారి ఈ వ్మూ లికను పిట్టుకుని ఒకరి శరీరాల్లోకరు పరకాయు ప్రవేశం చేయ్యా లను కోండి! ఇద్దరికీ శరీరాలు మారగలవు,'' అని చెప్పాడు.

''అయ్యా ! విలాసి డు భాగ్యవంతు డం టు న్నారు . ఆయు న నాశరీరంలోకి వూ రడానికి ఇష్టిపిడతాడా?''అని అను వూ నుగా అడిగాడు పిష్కొర్ఫ డు .

''తప్పకుండా ఇష్టిపిడతాడు . నీవంటివాడి కోసం ఆయు న ఎదు రు చూ స్తున్నాడు . వు వ్మా వూ త్రం బాగా ఆలోచించు కో! స వ్మాయ్ర వ కుడివి; ఆయు న నడివయు స్కు డు . నీ వయు సి నాయ్ర నకు ధారపోస్తున్నామహా రి!'' అంటూ హెచ్చరించాడు సాధు మహా

''వయు సి కంటే సి ఖం వు ఖ్యం నాకు. కాకిలా కలకాలం బ్రతికేకంటే, హంసిలా ఆర్నెల్లు జీవిస్తే చాలన్నారుగా పెద్దలు!'' అన్నాడు పిష్కొర్ఫ డు .

''రూపాలు చూసి అనుకునే సామెతల వల్ల ఉపయోగముండదు. ఈ ప్రపంచానికి కాకివల్ల జరిగిన లోటేవి టి? హంసివల్ల కలి గినవే లేవి టి? వ నిషీ అర్ధు నూడు లోతు గా



"ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి," అని సాధువు మరొకసారి పుష్కరుణ్ణి హెచ్చరించాడు.

అయినా వాడు ఆ హెచ్చరికను పట్టించుకోక, మర్నాడు వేకువజామునే బయలుదేరి పక్క ఊరుకు వెళ్ళి, విలాసుణ్ణి కలుసుకుని తన కోరిక చెప్పుకున్నాడు.

విలాసుడు సంతోషంగా, "నీవంటివాడి కోసమే ఎదురు చూస్తున్నాను. ఇకమీదట నీ శరీరం నాది, నా శరీరం నీది – అదీ మనం కోరినంతకాలమే," అన్నాడు.

ఆ తర్వాత వాళ్ళిద్దరూ మూలికసాయంతో, ఒకరి శరీరాల్లోకి ఒకరు పరకాయప్రవేశం చేశారు. అప్పటినుంచీ, పుష్కరుడు, ఆ ఇంటి యజమాని అయ్యాడు. విలాసుడు, ఆ ఇంట్లో పనివాడయ్యాడు.

శరీరం మారగానే పుష్కరుడికి ఎంతో ఉత్సాహంవచ్చింది. వాడికి మిఠాయిలు తినాలని ఎంతో కోరికగా ఉంది. వాడు విలాసుడి చెల్లెల్ని పిలిచి, "చెల్లాయ్! ఈ రోజు మిఠాయిలు చేయించు," అన్నాడు ఉత్సాహంగా.

విలాసుడి చెల్లెలు వంటావిడచేత ఇరవై మిఠాయి ఉండలు చేయించి, పుష్కరుడిలోని విలాసుణ్ణి పిలిచి, "ఒరేయ్, పుష్కరా! పనిలో చేరిన రోజునే నీ పంట పండింది. అయ్యగారు చూస్తుండగా, నువ్వు తినగలిగినన్ని మిఠాయి ఉండలు తిను. ఆయన కొంతకాలంగా కుదరని వ్యాధులతో బాధపడుతున్నాడు. తను తినకూడనివి పనివాళ్ళు తింటూంటే చూసి ఆనందించడం ఆయనకు అలవాటు," అన్నది.

ఆ వెంటనే పుష్కరుడి శరీరంలోని విలాసుడు ఆబగా నాలుగు ఉండలు తిని, "ఆహా, ఇటువంటి మిఠాయిలు తిని ఎన్నిరోజులైంది!" అనుకున్నాడు.

విలాసుడి శరీరంలోని పుష్కరుడు, "నేను పరకాయప్రవేశం చేసిన శరీరంలో ఎన్ని వ్యాధులుంటే ఏంగాక! నేను మిఠాయిలు తినకుండా ఉండలేను," అనుకుంటూ, రెండు మిఠాయి ఉండలు తిన్నాడు.

ఇది చూసి విలాసుడి చెల్లెలు, "ఎంత పనిచేశావన్నయ్యా! సరే, నదీతీరందాకా వేగంగా నడిచి వెళ్ళి తిరిగి రా! రోజూ విడవకుండా వ్యాయామం చేస్తూంటే, ఇష్టమైనవేవైనా తినవచ్చునని వైద్యుడు చెప్పినా, నువ్వు కొద్దిదూరం నడవడానికైనా బద్ధకిస్తున్నావు," అన్నది చిరుకోపంగా.

దానితో ఇద్దరూ నదీతీరంకేసి వేగంగా నడిచి కొంతసేపటికి ఇల్లు చేరారు. ఆ సమయంలో విలాసుడి అనారోగ్యమైన శరీరంలో ఉన్న పుష్కరుడికి, ఒక్కొక్క ఇబ్బందీ తెలిసి


రాసాగింది. లోగడ ఎంత కష్టపడినా కడుపు నిండని తను, ఇప్పుడు కోరినవన్నీ తినాలను కుంటే, అందుకు వ్యాయామమొక్కటే సరైన మార్గంగా తోచింది. అందుకని వాడు రోజూ అన్నిరకాల వ్యాయామాలూ చేయసాగాడు. అలా కొన్ని మాసాలు గడిచేసరికి పుష్కరుడి శరీరానికున్న ఒక్కొక్క జబ్బూ నివారణ కావడం ప్రారంభించింది.

ఇది ఇలావుండగా – పుష్కరుడిశరీరంలో ఉన్న విలాసుడికి, కష్టపడి నౌకరులా ఇంటి పనులు చేయాలంటే శరీరంలో శక్తివున్నా మనసొప్పేదికాదు. ఎప్పుడూ ఆయన నకు కూర్చుని తినాలనే వుండేది. కాని రోజులు గడుస్తున్నకొద్దీ విలాసుడి శరీరంలో ఉన్న పుష్కరుడు, ఆయనకు కష్టమైన ఇంటి పనులు చెప్పడమేగాక, తనక్కూడా సేవలు చేయించుకునేవాడు.

ఒకసారి పుష్కరుడిలో ఉన్న విలాసుడు ఉక్రోషంగా, "నా కారణంగా నీకు ధనయోగంపట్టింది. ఆ కృతజ్ఞతతో అయినా, నువ్వు నన్ను గౌరవంగా చూసుకోవాలి. ఇంటి పనులన్నింటికీ వేరే పనివాణ్ణి పెట్టు.నన్ను హాయిగా సుఖాలను భవించనీ!" అన్నాడు.

పుష్కరుడిందుకు ఒప్పుకోక, "ఇష్టమైతే నేనుచెప్పినట్టు పడివుండు. లేదా మళ్ళీ మనం శరీరాలు మార్చుకుని, ఎవరికి తోచిన విధంగా వాళ్ళం బతుకుదాం," అన్నాడు.

ఇంటి పనులన్నీ చేయడానికి శ్రమగా ఉన్నప్పటికీ, వయసులో ఉన్న పుష్కరుడి శరీరం ఎంతో అనువుగా ఉండడంవల్ల, విలాసుడాశరీరాన్ని అంత త్వరగా విడిచి పెట్టడానికి ఇష్టపడలేదు.



ఇలా ఒక సంవత్సరం గడిచాక, పక్క ఊరి సాధు మహాత్ములు చూడ వచ్చాడు. ఇద్దరూ సాధువుకు నమస్కరించి, తమ తమ అనుభవాలు చెప్పుకున్నారు. అప్పుడు సాధువు, పుష్కరుడితో, "సంవత్సరంపాటు విలాసుడి శరీరంలో ఉండి, ధనం ఇచ్చే అన్ని సుఖాలూ అనుభవించావుగనక ఇప్పటికి విలాసుడి శరీరాన్ని విడిచిపెట్టి, నీ శరీరంలోకి మారిపో," అని ఆదేశించాడు.

పుష్కరుడు వెంటనే, "అందుకు నేను సిద్ధంగానే ఉన్నాను, స్వామీ! కానీ అ తర్వాత విలాసుడు నన్ను తన ఇంట పనివాడుగా ఉంచుకోవాలి," అంటూ నిబంధన పెట్టాడు.

దీనికి విలాసుడు కోపంగా,"తప్పకుండా, నా ఇంట పనివాడుగా ఉంచుకునేవాడినే, స్వామీ! అయితే, ఇప్పుడు నా శరీరంలో ఉన్న ఈ పుష్కరుడు కత్తున్నాడు! ఇంటి యజమానినైన నా చేత, అడ్డమైన ఇంటిపనులూ చేయించి, నానా

హింసిల్లా పెట్టాడు. అలాంటి వీడిని నాఇంట్లో మాపు కోపు నడం న్యాయ పూ?" అన్నాడు.

విలాసు డి ప్రశ్నకు సాధు మాకరినంగా, "అన్నివిధాలా న్యాయ వు నిపించు కుంటు ంది. వీ ఇద్దరూ ఒకరి కారణంగా వు రొకరు శారీరక వూ నసిక ఛిద్రాలను ంచి విపు క్తులయ్యా రు. పిష్కిరు డు వూ త్రం క తఘ్ను డు కాడు!" అని వూ లికసాయు ంతో, ఎవరి శరీరాల్లోవారు తిరిగి ప్రవేశించేలా చేసి, దీవించి వెళ్ళిపోయాడు.

బేతాళుడు ఈ కథచెప్పి, "రాజా, సాధువు చెప్పినదాంట్లో ధర్మం, నైతికవిలువల ప్రసక్తి చిన్నమెత్తుకూడా వున్నట్టు లేదుకదా? పుష్క రు డు క తఘ్ను డు కాదనడం వాస్తివ విరుద్ధంగా కనిపించడం లేదా? విలాసు డు, పిష్కిరు ల వు ధ్య తలెత్తిన అసిలు సివు స్యకు, సాధు మాకేవ లంతన వాక్చాతు ర్యంతో తాత్కాలికంగా తోచిన పరిష్కారం చెప్పినట్టు తెలుస్తున్నది గదా? ఈ సిందేహాలకు సివూ ధానం తెలిసీకూడా చెప్పక పాయూ వో, నీతల పిగిలిపాతు ంది," అన్నాడు.

దానికి విక్రవూ ర్క డు, "సాధు మాకవో కొన్ని వు హిత్తర శక్తులు న్నవాడేకాదు, వూ నవ నైజాన్ని క్షు ణ్ణంగా ఎరిగినవాడు. అయు న పిష్కిరు డు క తఘ్ను డు కాదనడంలో గొప్ప జీవిత సిత్యం వున్నది. పిష్కిరు డు, విలాసు డి శరీరంలో పిరకాయు ప్రవేశం చేశాక, కేవలం వు ధ్యవయ స్క డు వూ త్రమే అయు నా ఆయు న శరీరం, రకరకాల వ్యాధు లకు ఏ కారణంవల్ల గురైందో గ్రహించాడు. అయు న విలాసిజీవి తానికి దాసుడై కొద్దిపాటి పనిగాని, వ్యాయా వు ంగాని చేయు కపోవడవు, అంధు కు ప్రిధాన కారణం. ఈ ఆరోగ్యరహిస్యం తెలు సు కున్న పిష్కిరు డు అలాంటి ప్రివూ దం యక్షవనదశలో వున్న తన శరీరానికి రాకుండా మాడేందు కే వాడు, తన శరీరంలో వున్న విలాసు డిచేత శ్రవు తోకూడిన ఇంటి పిను లన్నీ చేయ్యి ంచాడు. అలా చేయ్యి ంచడం ద్వారా తనదేహ ఆరోగ్యం పిట్ల జాగ్రత్తవహించడంతో పాటు, విలాసు డికి శరీరశ్రవు చేసు అలవాటు ను కూడా కలిగిం చాడు. ఆ విధంగా విలాసు డికి, పిష్కిరు డు పిరోంగా ఎంతో వే లు చేశాడు. ఈ కారణాల వల్ల, పిష్కిరు ణ్ణి క తఘ్ను డనడం ఏవూ త్రం న్యాయ వు నిపించు కోదు," అన్నాడు.

రాజుకు ఈవిధంగా వ్యౌనభంగం కలగగానే, బేతాళుడు శవంతోసహా మాయమై, తిరిగి చెట్టెక్కాడు. – (కల్పితం)

[ఆధారం: జొన్నలగడ్డ రావు లక్ష్మి రచన]



మన పూర్వగాథలు-14

అదృష్టం చూపిన అద్భుతాలు!



జగన్నాధుడు, సుకుమారుడు అనే ఇద్దరు స్నేహితులు తమ గ్రామం నుంచి నగరానికి బయలుదేరారు. అనారోగ్యంతో అవస్థపడుతూన్న బంధువును చూడడానికి జగన్నాధుడూ, ఇంటికి అవసరమైన సరుకులు కొనడానికి సుకుమారుడూ నగరానికి వెళ్ళవలసివచ్చింది. వాళ్ళు అడవిమార్గం గుండా నడవసాగారు.

ఒకానొకప్పుడు ఆ అడవిప్రాంతంలో ఒకకోట ఉండేది. యుద్ధంలో శత్రువులు దానిని నాశనం చేశారు. శిథిల భవనాల చుట్టూ చెట్టుచేమలు మొలిచి అడవిలా తయారయింది.

ఇద్దరు మిత్రులు ఆ శిథిలభవనాల సమీపంలో వెళుతూండగా హఠాత్తుగా ఆకాశం మేఘావృతమై వర్షం ఆరంభమయింది. వాళ్ళు తలదాచుకోవడానికి ఒక భవనం లోపలికి వెళ్ళారు. వాళ్ళు చూస్తూండగానే వాళ్ళ ఎదుటనున్న స్తంభం ఒకటి విరిగి నేలను ఒరిగింది. ఆ స్తంభం మధ్య నుంచి బంగారం నిండిన ఒక కుండ బయటపడింది.

దానిని మొదట చూసిన జగన్నాధుడు, "అదృష్టం అంటే ఇదే!" అని ఆనందంతో కేకపెట్టి, "దీనిని మనం చెరిసగం పంచుకుందాం. కొంత మనకోసం, మరికొంత మన బంధుమిత్రులకోసం ఉపయోగించుకుందాం! మన జీవితం హాయిగా గడిచిపోతుంది," అన్నాడు.

"అవును, తప్పక అలాగే చేద్దాం. అయితే, ఈ బంగారాన్ని పట్టపగలు అందరూ చూస్తూండగా ఇంటికి తీసుకుపోవడం అంత మంచిది కాదనుకుంటాను. నగరం నుంచి తిరిగి వచ్చేప్పుడు, సంచీ తీసుకువచ్చి, ఎవరి కంటా పడకుండా, రాత్రికి తీసుకువెళదాం, ఏమంటావు?" అన్నాడు సుకుమారుడు.

ఆ సూచన జగన్నాధుడికి కూడా నచ్చింది. ఇద్దరూ కలిసి కుండనెత్తి ఒక చెట్టు తొర్రలో దాచిపెట్టారు. వానవెలిశాక బయలుదేరి మధ్యాహ్నానికి నగరం చేరుకున్నారు. తాము వచ్చిన పనులు ముగించుకుని, సాయంకాలానికి నగరమధ్యంలో

'బింపు సార్'

ఉన్న ధర్మసత్రం దగ్గర కలుసుకోవాలని కూడబలుక్కుని విడిపోయారు.

జగన్నాథుడు తన బంధుమిత్రులను చూడడానికి వెళ్ళాడు. అయితే సుకుమారుడు మాత్రం, వెనక్కు తిరిగి అడవిలోని శిథిలభవనం చేరి, కుండలోని బంగారాన్ని ఒక సంచీలోకి మార్చి, పక్కనే గొయ్యి తీసి, సంచీని అందులో దాచి రాళ్ళతో పూడ్చేశాడు. బంగారం ఉన్న కుండలో మట్టిబెడ్డలు నింపి అదే తొర్రలో పెట్టి, వానలో తడుస్తూ హడావుడిగా సాయంకాలానికి నగరం చేరి అనుకున్న ధర్మసత్రం వద్ద జగన్నాథుణ్ణి కలుసుకున్నాడు.

"ఏమిటి బట్టలు తడిసిపోయాయి?" అని అడిగాడు జగన్నాథం.

సుకుమారుడు ఉలిక్కిపడి, "తడవడమా? లేదే. ఒళ్ళంతా చెమటలు పట్టాయి, అంతే," అన్నాడు.

"సరే, కావలసిన సరుకులన్నీ కొనేశావా?" అని అడిగాడు జగన్నాథుడు.

సుకుమారుడు మళ్ళీ తటపటాయిస్తూ, "ఆ.. ఆ.. కొన్నాను. వాటిని మా బంధుమిత్రుల ఇంట్లో పెట్టి ఈ రెండు సంచులు మాత్రం తెచ్చాను," అన్నాడు వాటిని చూపిస్తూ.

ఇద్దరూ తిరుగు ప్రయాణమయ్యారు. సుకుమారుడు దారిలో ఏవేవో మాట్లాడసాగాడు. "జగన్నాథా! ఆ బంగారాన్ని మొదట చూసింది నువ్వు. అందువల్ల పెద్దవాటా నీకే చెందాలి," అన్నాడు.

"నీ దొడ్డబుద్ధివల్ల అలా అంటున్నావేగాని, ఎవరు మొదట చూస్తే ఏం? బంగారాన్ని మనం సరిసమానంగా పంచుకోవాలి. అయితే ఇద్దరమూ పంచుకున్నదాన్లో కొంతభాగాన్ని గ్రామం కోసం ఉపయోగించాలి. నూరేళ్ళ క్రితం ఒక రాజు మన గ్రామానికి చెరువొకటి తవ్వించాడని నువ్వు వినే ఉంటావు. అది పూడిపోయి, ఇప్పుడొక బురదగుంటగా తయారయింది. దాన్ని పూడిక తీసి, బాగు చేయించాలి. సరేనా," అన్నాడు జగన్నాథుడు.

"చాలా మంచి ఆలోచన. అలాగే చేద్దాం," అన్నాడు సుకుమారుడు.

వాళ్ళు అడవిలోని శిథిల భవనాన్ని సమీపించేసరికి అర్ధరాత్రయింది. అయితే, తొర్రలో దాచిన కుండలో బంగారం బదులు మట్టిబెడ్డలు ఉండడం చూసి జగన్నాథుడు దిగ్భ్రాంతి చెందాడు.

"జగన్నాథా! ఏమిటీ వైపరీత్యం? దురదృష్టం అంటే ఇదే! మనం పూర్వజన్మలో ఎవరిని మోసం చేశామో, ఏమో! అందుకే ఈ జన్మలో చేతికందిన




దాన్ని నోటికందకుండా చేసి, విధి ఇలా పగ తీర్చుకున్నది. బంగారాన్ని చూపినట్టు చూపి, మట్టిబెడ్డలుగా మార్చేసింది, అయ్యో!" అంటూ సుకుమారుడు నెత్తి, నోరూ మొత్తుకుంటూ విలపించసాగాడు.

జగన్నాథుడు అమాయకుడేం కాదు. తన మిత్రుడు చేసిన మోసాన్ని సులభంగానే ఊహించాడు. అయితే, ఆ సంగతి బయటపెట్టకుండా, "మిత్రమా! పోతే పోయిందిలే. అది మనం కష్టపడి సంపాదించిన బంగారం కాదు. మనకు వచ్చిన నష్టం ఏమీ లేదు. దానిని ఒక కలగా భావించి మరిచిపోదాం. ఏడవకు, ఊరుకో," అని ఓదార్చాడు.

సుకుమారుడు టక్కున ఏడుపు మానేశాడు. ఇద్దరూ ఇళ్ళకు వచ్చేశారు.

మరునాడు సాయంకాలమే, సుకుమారుడు ఒంటరిగా అడవిలోకి వెళ్ళి, దాచిన బంగారాన్ని ఇంటికి తెచ్చుకున్నాడు. ఇల్లూ, పొలాలూ, వ్యాపారాలు అంటూ అతడి సంపదలు అభివృద్ధి చెందసాగాయి. జగన్నాథుడు తాను కోల్పోయిన తన వంతు బంగారాన్ని ఎలాగైనా రాబట్టాలని తీవ్రంగా ఆలోచించాడు. సరికొత్త పథకం రూపొందించాడు. తన ఇంటి ఆవరణలో సుకుమారుడు కూర్చున్న భంగిమలో ఒక మట్టివిగ్రహం తయారు చేశాడు. రెండు కోతిపిల్లలను తెచ్చి పెంచసాగాడు. రోజూ జగన్నాథుడు సుకుమారుడి మట్టిబొమ్మ తల మీద, చేతుల మీద, ఒడిలో వేరుశనగ కాయలను, గింజలను చల్లి వాటి మీదికి కోతి పిల్లలను వదిలి తినిపించేవాడు.

కొన్నాళ్ళు గడిచాయి. సుకుమారుడూ, అతని భార్యా తీర్థయాత్రలకు వెళ్ళి రావాలనుకున్నారు. తమతోపాటు రమ్మని సుకుమారుడు జగన్నాథుణ్ణి కూడా పిలిచాడు కాని, అతడు తన పరిస్థితులు అనుకూలంగా లేవని రానన్నాడు. అప్పుడు సుకుమారుడు, "పిల్లల్ని అంతదూరం మాతో తీసుకు వెళ్ళడం ఇబ్బంది గనక, నా ఇద్దరి పిల్లల్నీ నీ దగ్గర వదిలి వెళతాం. మేము తిరిగి వచ్చేంతవరకు వాళ్ళను జాగ్రత్తగా చూసుకో," అన్నాడు.



"తప్పక చూసుకుంటాను," అన్నాడు జగన్నాథుడు చిన్నగా నవ్వుతూ. సుకుమారుడు ఎనిమిది, ఆరేళ్ళ వయసు వాళ్ళయిన తన ఇద్దరు కొడుకులనూ తెచ్చి, జగన్నాథుడికి అప్పగించి, భార్యతో సహా తీర్థయాత్రలకు వెళ్ళాడు.

జగన్నాథుడు పిల్లల్ని ఎంతో ప్రేమగా చూసుకోసాగాడు. పిల్లలకు మామిడి పళ్ళంటే మహా ఇష్టం అని అతడు గ్రహించాడు. ఒకనాడు అతడు పిల్లలిద్దరినీ చేరబిలిచి, "చిట్టి నాన్నలూ! కొద్దిదూరంలో మా మామయ్యకు పెద్ద మామిడి తోట ఉంది. అక్కడ మీకు కావలసినన్ని తియ్యటి పళ్ళు తినవచ్చు, వెళదామా?" అన్నాడు.

పిల్లలు ఆ మాట వినగానే సంతోషంతో ఎగిరి గంతేశారు. జగన్నాథుడు వాళ్ళను తీసుకువెళ్ళి, మామయ్య ఇంట వదిలి, జాగ్రత్తగా చూసుకునే ఏర్పాట్లు చేసి వచ్చాడు.

ఒక వారం తరవాత తీర్థయాత్రలకు వెళ్ళిన సుకుమారుడూ, అతని భార్యా తిరిగి వచ్చారు. సుకుమారుడు వచ్చీరాగానే జగన్నాథుడి ఇంటికి

వెళ్ళాడు. "తీర్థయాత్ర బాగా సాగిందా?" అని అడిగాడు జగన్నాథుడు.

"మా పిల్లల్ని చూసుకోవడానికి నీలాంటి మిత్రుడు ఉండబట్టే నిశ్చింతగా వెళ్ళిరాగలిగాం," అంటూ సుకుమారుడు పిల్లలకోసం చూస్తూ, "మాపిల్లల్ని పిలువు. తీసుకువెళతాను," అన్నాడు.

"కూర్చో మిత్రమా!" అస్నేహితుడికి ఆసనం చూపి, అతడు కూర్చున్నాక, "దురదృష్టం ఎలాంటి విపరీత్యాలను సృష్టించగలదో, మిగతావాళ్ళకన్నా మనకు బాగా తెలుసు. ఎందుకంటే మనం దాని ఫలితాన్ని స్వయంగా అనుభవించినవాళ్ళం. మేలిమి బంగారాన్ని మట్టిబెడ్డలుగా మార్చిన వైనాన్ని మనం కళ్ళారా చూశాం కదా? ఇప్పుడేమో బంగారంలాంటి నీ ఇద్దరు కొడుకులను, కోతిపిల్లలుగా మార్చేసింది," అన్నాడు జగన్నాథుడు.

"ఏమిటీ! నా పిల్లలు కోతిపిల్లలుగా మారిపోయారా?" అన్నాడు సుకుమారుడు పిచ్చెక్కినవాడిలా.

"అవును, అయితే చాలా అందమైన చలాకీ కోతిపిల్లలు! అవి నిన్ను చూసి ఎలా ఆనందిస్తాయో చూడు," అంటూ జగన్నాథుడు ఇంట్లోకి వెళ్ళి కోతిపిల్లలను తెచ్చి సుకుమారుడి దగ్గర వదిలాడు.

సుకుమారుడి మట్టి విగ్రహాంపైనుంచి వేరుశనక్కాయలను ఏరుకుతినే అలవాటు గల కోతులు రెండూ, ఒక్క గెంతున సుకుమారుడి ఒడిలోకి గెంతాయి. గింజల కోసం అతడి జుట్టు వెతికాయి. చేతులు రక్కాయి. నానాచేష్టలు చేయసాగాయి.

"నీ మీదికి నీ పిల్లలు ఎంత ప్రేమతో ఎగబడుతున్నారో చూడు!" అన్నాడు జగన్నాథుడు వ్యంగ్యంగా నవ్వుతూ.

సుకుమారుడు దిగ్భ్రాంతితో అవాక్కయి పోయాడు. కొంతసేపటికి తేరుకుని, తనమిత్రుడు మంచివాడేగాని, మూర్ఖుడో, అమాయకుడో కాదని నెమ్మదిగా గ్రహించాడు.

మౌనంగా లేచి ఇంటికివెళ్ళి బంగారం నిండిన సంచీతో తిరిగివచ్చాడు. దానిని స్నేహితుడి ఎదుట రెండుభాగాలుగా చేశాడు. ఒకభాగం మిత్రుడికి ఇచ్చి,రెండవభాగం తాను తీసుకుని ఇంటికెళ్ళాడు.

ఆ తరవాత జగన్నాథుడు సుకుమారుణ్ణి వెంటబెట్టుకుని తనమేనమామ ఊరికి బయలుదేరాడు. మామిడితోటలో పిల్లలు పళ్ళు తింటూ హాయిగా ఆడుకుంటున్నారు. తండ్రిని చూశాక, అయిష్టంగానే అతడి వెంట ఇంటికి బయలుదేరారు.

ఈ సంఘటన తరవాత కూడా జగన్నాథుడూ, సుకుమారుడూ మిత్రులుగానే కొనసాగారు. తమ వ్యాపారంలో ఏమైనా సమస్యలు తలెత్తినప్పుడు, సుకుమారుడు జగన్నాథుణ్ణి సంప్రదించేవాడు. జగన్నాథుడు అతనికి చక్కనిసలహాలతో పరిష్కారమార్గం సూచించేవాడు. - [జైనకథ ఆధారంగా]





చంబా రుమాల్

ఇదొక చేతిరుమాలు. ఇది మీ దగ్గర ఉన్నప్పటికీ ముక్కు చీదుకోవడానికిగాని, వేళ్ళ తడి తుడుచుకోవడానికిగాని దీనిని ఉపయోగించడానికి మీకు మనసు రాదు. ఎందుకంటే అద్భుతమైన అల్లికలతో అంత అందంగా ఉంటుందీ చేతిరుమాలు. దీని పేరు చంబారుమాల. హిమాచలప్రదేశ్‌లోని ఒక పట్టణమైన చంబాలో ఇది చాలా ప్రసిద్ధంగనుక దీనికాపేరు వచ్చింది.

ఈ రుమాళ్ళ అల్లికపనులు చేయడంలో అక్కడి రాచకుటుంబాలకూ, సంపన్న వర్గాలకూ చెందిన స్త్రీలు ఎంతో ఆసక్తి కనబరిచేవారు. అందంగా అల్లికపనులు (ఎంబ్రాయిడరీ) గల ఈ చతురస్రాకార చేతిరుమాళ్ళు పద్ధెనిమిది, పందొమ్మిదవ శతాబ్దాలలో అధికప్రాచుర్యం పొందింది. ఈ కాలఘట్టంలో పలువురు అల్లిక కళాకారులు మొగల సామ్రాజ్యాన్ని వదిలి హిమాచలప్రదేశ్‌లోని చంబా, కాంగ్రా, బాషొలి ప్రాంతాలలో స్థిరపడ్డారు. ఉన్నతవర్గాలకు చెందిన స్త్రీలు వారిని పిలిపించి, రుమాళ్ళ మీద రేఖాచిత్రాలు గీయించుకుని వాటి మీద పట్టుదారాలతో తామే స్వయంగా అతి సూక్ష్మమైన అల్లికపనులు చేసుకునేవారు.



మహాభారత యుద్ధదృశ్యాలు, గోపికలతో కృష్ణుడు, సిద్ధి, బుద్ధి సమేతుడైన విఘ్నేశ్వరుడు మొదలైన దృశ్యాలను రుమాళ్ళ మీద చిత్రించేవారు. 16వ శతాబ్దంలో గురునానక్ సోదరి బీబనాన్కి అల్లిన రుమాలునే ఇవాళ ఉన్న రుమాళ్ళలోకెల్లా చాలా ప్రాచీనమైనదిగా చెబుతారు. పంజాబ జిల్లాలోని హోషియార్‌పూర్ జిల్లా మ్యూజియంలో ఈ రుమాలు ఈనాటికీ భద్రపరచబడి ఉన్నది.



అరపళ్ళెం – నిండుపళ్ళెం

సూరయ్య అనేవాడు కాయకష్టం చేసుకుని బ్రతుకుతున్నాడు. రెక్కలు ముక్కలు చేసుకున్నా, రోజుకు అయిదు రూపాయలు దొరకడం గగనంగా మారడంవల్ల, వాడి సంపాదన తిండికే చాలడం లేదు. కానీ వాడికైతే బోలెడు డబ్బు సంపాదించి వైభవంగా జీవించాలని మారి.

ఇలా మారగా – ఆ ఊళ్ళోని రంగనాథం అనే శ్రీమంతుడి భార్య సావిత్రికి ఉన్నట్టుండి పెద్ద జబ్బు చేసింది. సమయానికి రంగనాథం కొడుకు, కోడలు ఊళ్ళో లేరు. ఇద్దరూ ఏదో మొక్కు తీర్చుకునేందుకు కాశీ వెళ్ళారు. ఆరు వారాలదాకా రారు. రంగనాథం, వైద్యుణ్ణి పిలిపిస్తే అతను సావిత్రికి నాడి చూసి, "పెద్దగా కంగారు పడాల్సిందేమీ లేదు. మందు పుచ్చుకుంటే రెండ్రోజుల్లో జబ్బు తగ్గిపోతుంది. అయితే, ఆ తర్వాత రెండు మూడు నెలలపాటు, ఈమె పూర్తి విశ్రాంతి తీసుకోవాలి. ఏ పనీ చేయకూడదు," అని రంగనాథానికి చెప్పి మందిచ్చి వెళ్ళాడు.

అప్పుడు రంగనాథం, సూరయ్యకు కబురు చేసి, ఇంట్లో తిండిపెట్టి రోజుకు ఐదు రూపాయలిస్తాననీ, తన ఇంట్లో వంటతోసహా అన్ని పనులూ చేసిపెట్టాలనీ చెప్పాడు. సూరయ్య తనకు వంట రాదంటే, సావిత్రి దగ్గరుండి అన్నీ నేర్పిస్తుందని హామీ ఇచ్చాడు, రంగనాథం. సూరయ్య సరేనని అతని ఇంట్లో పనికి చేరాడు.


సూరయ్య చలాకీ మనిషి. ఏ పని చెప్పినా ఇట్టే చేసేవాడు. వంట కూడా వాడికి తొందరగానే వచ్చేసింది. సావిత్రి వాణ్ణి మెచ్చుకుని, "ఆడపిల్లలకైనా ఇంత తొందరగా వంట రాదు. నువ్వు చాలా తెలివైనవాడివి. నీకు పని దక్షత ఎక్కువ. తప్పక వృద్ధిలోకి వస్తావు" అన్నది.

సూరయ్య వంటను రంగనాథం కూడా మెచ్చుకునేవాడు. ముఖ్యంగా వాడెప్పుడైనా పులిహోర చేస్తే, దాని రుచి అద్భుతంగా వుండేది. అలాంటి పులిహోర తామెప్పుడూ తినలేదని దంపతులిద్దరూ అబ్బురపడితే,

"వసుంధర"

"ఏమోనండీ నాకు తెలియదు. పులిహోర చేయడం నేనీ ఇంట్లోనే నేర్చుకున్నాను," అనేవాడు సూరయ్య.

అలా ఆరు వారాలిట్టే గడిచిపోయాయి. రంగనాథం కొడుకు, కోడలు కాశీ నుంచి తిరిగొచ్చారు. ఇక ఆ ఇంట్లో సూరయ్య అవసరం లేదు. అందుకు సూరయ్య దిగులుపడి, "మీ ఇంట్లో నాకెంతో సుఖంగా వుంది. నాకిచ్చే జీతం మీకేమీ ఎక్కువకాదు. కలకాలం నన్ను మీ ఇంట్లోనే ఉంచుకోండి. నమ్మకంగా పని చేస్తాను," అన్నాడు.




రంగనాథం నవ్వి, "మా అబ్బాయి బయట పనులు చూస్తు, నేనింట్లో వుంటాను. కోడలు వంటపని చూసుకుంటుంది. మిగతా పనులు చేయడానికి నెలకు పాతిక రూపాయలిస్తే పనివాళ్ళు దొరుకుతారు. అలాంటప్పుడు, ఇంత జీతమిచ్చి నిన్నెలా ఉంచుకుంటాం. ఎంత శ్రీమంతులకైనా అనవసరపు ఖర్చులు తగ్గించుకుంటేనే ఆస్తి నిలబడుతుంది. నువ్వు కష్టపడి పనిచేస్తావు, నిజాయితీపరుడివి; నమ్మకస్తుడివి. ఆ పైన తెలివితేటలున్నాయి. నీకు మా ఇంటినే నమ్ముకోవాల్సిన అవసరం లేదు," అన్నాడు.

అయినా సూరయ్య దిగులు పోలేదు. కొంతసేపు తల వంచుకుని ఆలోచించి, "బాబూ, నా తెలివి మెచ్చుకున్నది, ఇంతవరకూ మీరొక్కరే. నా తెలివి నాకు కూడు పెడుతుందని మీకు అనిపిస్తే, ఆ ఉపాయం కూడా మీరే చెప్పండి," అన్నాడు రంగనాథంతో.

"ఒరేయ్, నీకులాగా పులిహోర చేసేవాణ్ణింతవరకూ, నేను చూడలేదు. మన ఊరి చివర సంతలో పులిహోర చేసి అమ్మావంటే, నీ జాతకం మారిపోతుంది. పెట్టుబడికి డబ్బు కావాలంటే అప్పుగా నేనిస్తాను," అన్నాడు రంగనాథం.

సూరయ్య ముందు తటపటాయించాడు కానీ రంగనాథం మరీమరీ చెప్పడంతో, వాడికి ధైర్యం వచ్చింది. ఆ తర్వాత రెండు రోజుల్లోనే పులిహోర వ్యాపారం ప్రారంభించాడు. వాడి వ్యాపారం బాగా సాగుతూ మంచి లాభాలు తెచ్చిపెడుతున్నది. అలా నెల రోజులు గడిచాక, వాడు ఉత్సాహం కొద్దీ రంగనాథానికి చిన్న కానుకను తీసుకుని వెళ్ళి కృతజ్ఞతగా బహూకరించాడు.

వ్యాపారమెలా వున్నదని రంగనాథం అడిగాడు. దానికి సూరయ్య, "బాబూ! అంతా బాగానే వుంది. కానీ ఒక్కొక్కరోజు పులిహోర పెద్ద గంగాళం నిండా చేసినా అంతా చెల్లిపోతు



న్నది. ఒక్కోరోజు సిగం కూడా చెల్లడం లేదు. పు రీ ఎక్కువ చేస్తే, కాసుపిటికి చల్లారిపొ ల్లు ఒదని కొందర్ర కొనడం లేదు. చాలా సిర్ర కు వ ధా అల్లు పొతు న్నది. అల్లు నా లాభాలు వస్తున్నాల్లు. కానీ కొంత సిర్ర కు వ ధాకాకపోతే ఇంకా ఎక్కువ లాభంగా మూడేది,'' అన్నాథ్రు.

రంగనాధం దీనికి చిరాకుపిడి, '' వ్యాపార పు ంటే కొనేవాళ్ళకు సిధ్ర పాయ్ర ంగా మూడాలి; నీక్కాధ్ర. కొందర్ర కొద్దిగా తినడానికే ఇష్టపిడ తార్ర. నీకు నీ సాయ్యా నికి ఒ క వ్ర నిషీని పేట్టుకో. అప్పిటికప్పుడ్ర అన్నం వండడానికీ, పులిహోరపోపు చెయ్యడానికీ – సర్ర కు వేడిగా మూడడానికీ పొల్లు య సేగ మూడేలాగా వ్రూ థ్రు పోల్లు యలు సీద్ధం చేసు కో. జనానికి ఎలా కావాలంటే అలా, ఎంత కావాలంటే అంత పిళిహోర ఇస్తూండు. ఇప్పుడు పిళ్ళెం అర్ధర్రా పొల్లు కి అ వ్ర మ్రత్రూ ంటే, అ రపిళ్ళెం పావలాకు అవ్ర్రు. అలా చేస్తే నీ వ్యాపారం నీకు లాభాలు తెచ్చిపేట్టడవే కాక వ్ర రి కొందరికి ఉపాధి కల్పిస్తుంది,'' అంటూ వ్ర ందలించాథ్రు.

శ్రద్ధగా విన్న సీ్రా రయ్ర య తలాడిస్తూ, ''బాబూ! వీ బ్ర ్ర గట్టిది. నా అద ష్టంకొద్దీ కొన్నాళ్ళ వీ ఇంట్లో పినిచేసు అవకాశం లభించింది. వీ సిలహా తప్పకుండా పాటి స్తాన్ర. ఇలాగే నాకు సిప్ర స్య వచ్చినప్పి డల్లా, వీ వద్దకు వస్తూంటాను. తవ్ర ర్ర సిలహాలిస్తూండండి,'' అన్నాథ్రు రంగనాథాన్ని మెచ్చుకుంటూ.


''వ్రూ టి వ్రూ టికీ ఇతర్ర ల సిలహాలు తీసు కోవడం, వ్యాపారికి వ్ర ంచిల ్ఇం కాధ్ర. ఇంకొకసారి న్ర మ్యూ నా దగ్గరకు వచ్చి సిప్ర స్య చెబితే – వ్యాపారం వ్రూ నేయ్ర వ్ర ని సిలహా ఇస్తాన్ర,'' అని రంగనాధం, సీ్రా రయ్ర యన్ర పిరాుశాథ్రు.

అయితే, ఇంతలో సూరయ్య పులిహోర వ్యాపారం మరింత బాగా సాగుతున్నది. వాడి కింద ఇప్పుడు ముగ్గురు పనివాళ్ళున్నారు. వచ్చినవాళ్ళకు వాడు కోరినట్టు పులిహోర కలిపి ఇస్తున్నాడు. చాలామంది అప్పటికప్పుడు అడిగి వేడివేడిగా పులిహోర చేయించుకుంటున్నారు. కొందరికి పులుపెక్కువ కావాలి. కొందరికి కారమెక్కువ కావాలి.

ఇప్పుడు సూరయ్యకు ఒకే ఒక ఇబ్బంది. చాలామంది వాడిని ముందుగా అరపళ్ళెం పులిహోర అడుగుతున్నారు. అది తిని రుచిగా ఉందని ఇంకో అరపళ్ళెం చేయించుకుంటున్నారు. సూరయ్యకు అరపళ్ళెం చేయాలన్నా, పళ్ళెంనిండా చేయాలన్నా తీసుకునే సమయం ఒక్కటే. అందువల్ల పది నిండు పళ్ళేలు అమ్ముడు పోవలసిన సమయంలో, పది అర పళ్ళేలు మాత్రమే అమ్ముడుపోతున్నాయి! తినేవాళ్ళెవరూ ఎలాగూ నిండు పళ్ళేనికి తక్కువ తినడం లేదు. ఈ సమస్యనెలా పరిష్కరించాలా అని కొన్నాళ్ళు తీవ్రంగా ఆలోచించసాగాడు, సూరయ్య.

సూరయ్య వ్యాపారం ఎలా సాగుతున్నదన్న కుతూహలం రంగనాథానికి ఉంది. కొద్ది మాసాలుగా సూరయ్య అతన్ని కలుసుకునేందుకు రాలేదు. అందువల్ల ఒకసారి తనే స్వయంగా సంతకు వెళ్ళి వాడి వ్యాపారం తీరు, పులిహోర రుచి చూడాలని ఆయన అనుకున్నాడు.

ఒకనాడు రంగనాథం సంతకు వెళ్ళేసరికి, సూరయ్య దుకాణంవద్ద చాలా రద్దీగా ఉంది. ఇద్దరు మనుషులు వంటపొయ్యిల వద్ద హడావుడి పడుతున్నారు. ఒక మనిషి సూరయ్యకు విస్తరాకులు, పళ్ళాలు, జనానికి మంచినీళ్ళు అందిస్తున్నాడు. సాయంకాలం అయ్యేకొద్దీ ఒకరి వెనక ఒకరుగా మనుషులు వస్తున్నారు. కూర్చోవడానికి కూడా చోటు లేనంత రద్దీ తయారయింది.



రంగనాథం, పూరయ్య పిళ్ళెం నిండా సిర్ధతున్న పిఱిహోరను చూసీ, ''అర్ధ రూపా ర్లు కి చాలా ఎక్కువే ఇస్తున్నాడు. నేనైతే ఇంత తినలేను, అరపిళ్ళెం తీసి కోవాలి!'' అను కుంటూ, దగ్గరికి వెళ్ళి వు ంచినీళ్ళందించే వు నిషీతో, తనకూ ఒక అరపిళ్ళెం పిఱిహోర కావాలని చెప్పాడు. క్షణాలమీద పులిహోర అందింది. కానీ రుగనాధాన్ని ఇంకాపూరయ్య చూ డలేదు.

రంగనాధం పిఱిహోరను చూసీ,అది పిళ్ళెం నిండ్రు గా మాడడం గవు నించి ఆశ్చర్యపిడ్డాడ్రు. అర్లు తే, అందించిన వు నిషీ అది అరపిళ్ళెవే అనడంతో స్థివి తపిడి రు చి చూ శాడు. పిఱి హోర అద్భుతంగా మాది. తనకు తెలియు కుం డానే అయు న అదంతా తినేసీ, పావలాకాసి తీసీ వు ంచినీళ్ళ తెచ్చిన వు నిషీకివ్వబోతే, వాడు, ''అయ్యా, తవు రు అ ర్ధరూ పాయ్లు ఇవ్వాలి!'' అన్నాడు.

''కానీ నేనడిగింది అరపిళ్ళెం కదా!''అన్నాడు రంగనాథం కాస్త గట్టిగా.

అప్పుడు పూరయ్య ఆ గొంతు గు ర్తుపిట్టి తలెత్తి చూసీ, రంగనాధానికి చటు క్కున నవు స్కరించి, ''ఒరేయ్, ఆ బాబు దగ్గర డబ్బు తీసు కోకు,'' అంటూ తన వు నిషీని కే వాచ్చ రించాడు.

రంగనాధం అక్కడ రద్దీ కాస్త తగ్గేదాకా ఆగి పూరయ్యతో, ''వ్యాపారం లాభాలెక్కువ రావాలను కోవడం తప్పుకాదు. కానీ జనాన్ని మోసం చెయ్యకూడదు. నీ మనిషి నాకు అర పిళ్ళెం పిఱిహోర ఇచ్చి, నిండు పిళ్ళెం ధర అడు గు తున్నాడు,'' అన్నాడు.

అందు కు పూరయ్య నవ్వి, ''బాబూ! అందరూ ఒక నిండు పళ్ళెం బదులు రెండు అరపిళ్ళాలు తింటూ ంటే, నాకు పని ఎక్కువ ర్లు ంది. అరపిళ్ళెం ఇవ్వనంటే జనం పిఱిహోర కొనకుండా వెళ్ళిపోతున్నారు. అందు కని, నిండు పిళ్ళాన్నే అరపిళ్ళెవు ని అర్ధరూ పాయ్లు కే అవ్వు తున్నాను. నేను సిరు కు తగ్గించలేదు. ధరను పెంచలేదు. నిండు పిళ్ళానికి అరపిళ్ళె వు సొబరు పెట్టాను, అంతే! ఇందు లో మోసం మాదంటారా?'' అన్నాడు.

''ఏ వూ త్రం లేదు,'' అ ని రంగనాధం పూరయ్య భు జం తట్టి, ''ఇకప్పైను మ్వూ వూ వ్వూ లు పూరయ్యగా కాకుండా పిఱిహోర పూరయ్యగాబరు తెచ్చుకోగలమ్మాచాలా సింతోషం,''అని అక్కణ్ణించి వెళ్ళిపోయాడు.



చందవూ వు కబు ర్లు

రూపాయి నోట్ల మాలలు



ఈ నూతన సంవత్సరం రోజున చెన్నైలోని ఒక దేవాలయ ంలో రూ పాయ్లు నోట్ల హారాలతో విఘ్నే శ్వరుణ్ణి అలంకరించారు. మొత్తం 6,50,000 రూ పాయ ల విలు వచేసు 50/ 100/500/ 1000 రూ పాయ ల నోట్లను వూ లగా కట్టి విగ్రహానికి అలంకరించారు . ఆ దేవాలయా నికి తరచూ వచ్చే భక్తులు ఈ వై త్తాన్ని విఘ్నేశ్వర డికి నూ తన సంవత్సర కాను కగా సవు ర్పించారు . చెన్నై శివార్లలోని వు రొక అవు ్మవారి గు డిలో భద్రకాళి అవు ్మన విగ్రహాన్ని ఇదే సందర్భంగా 5/50/100/500 రూపాయల నోట్లతో (మొత్తం 2,00,000) అలంకరించారు .

సూదులు గుచ్చుకోవడంలో రికార్డు!



కెనడాకు చెందిన 34 యేళ్ళ బ్రెంట్ వై ఫాట ఎలాగైనా ఏదైనా ఒక అసాధారణవైన ప్రపంచ రికార్డ్ను సృ ష్టించాలను కున్నాడు . అందు కు అతడు ఒళ్ళంతా సూ దు లు గు చ్చుకున్నాడు . వెయ్యి సూ దు లు గు చ్చుకోవాలని ప్రయ త్నించి 702సూ దు లను ఒళ్ళంతా వు ఖ్యంగా కాళ్ళపై పాదాలపై గు చ్చుకున్నాడు .అందు కుఅయ నను 8 గంటలు పట్టింది. ఆ తరవాత బాధను భరించ లేకపోయాడు. ఒక్కొక్క సూదిని సరైన స్థానంలో అవు ర్చి గు చ్చడానికి 5 నివు షాలు పట్టేది. ఆ తరవాత వాటిని బయ టకు లాగడం వు రింత బాధాకరంగా ఉండేది. ఎలాగైతేనేం తాను అను కున్న రికార్డ్ను సృ ష్టించాడు . వూ నిటోబా నివాసీ అయి న వై ఫాట ఇలా సూ దు లన్నీ గు చ్చుకునేంత వరకు హెడ్ఫోన్స్ పెట్టు కుని ఇష్టమైన సంగీతం వింటూ నే గడిపాడు . అంటే సంగీతం ఆయ న బాధను కొంతవరకు ఉపశవు నపచేసిందను కోవాలి. అంతే కదా!

హర్యానా జానపద కథ

భారతీయ సంస్కృతి, నాగరికత ప్రప్రథమంగా వెల్లివిరిసిన భూమిగా హర్యానాకు మనదేశ చరిత్రలో విశిష్టస్థానం ఉన్నది. హర్యానా భరతవంశస్థుల జన్మభూమి. బ్రహ్మదేవుడు ఇక్కడ తపస్సు చేసి, ఆ తర్వాత ప్రపంచాన్ని సృష్టించాడని పురాణాలు చెబుతాయి. వేదవ్యాసుడు మహాభారత గ్రంథాన్ని ఇక్కడే రచించాడని చెబుతారు. శ్రీకృష్ణుడు అర్జునుడికి భగవద్గీతను బోధించిన ధర్మక్షేత్రమైన కురుక్షేత్రం కూడా ఇక్కడే ఉన్నది!

హర్యానా రాష్ట్రం 1966 నవంబర్ 1వ తేదీ ఏర్పాటయ్యింది. 44,000 చ.కి.మీ. విస్తీర్ణంగల ఈ రాష్ట్ర జనాభా 2,10,82,989.

తూర్పువైపున ఉత్తరప్రదేశ్, ఢిల్లీ; పడమరగా పంజాబ్; ఉత్తరదిశలో హిమాచల ప్రదేశ్; దక్షిణంగా రాజస్థాన రాష్ట్రాలను సరిహద్దులుగా కలిగి ఉన్నది.

ఈ రాష్ట్రంలోని ముఖ్యమైన పర్వత భూభాగాలు శివాలిక్, ఆరావళీ పర్వత ప్రాంతాలు. యమున, ఘగ్గర్ ప్రధాననదులు. పురాణాలలో చెప్పబడుతూన్న సరస్వతీనది హర్యానా గుండా అంతర్వాహినిగా ప్రవహిస్తున్నదని చెబుతారు.

చండీఘడ్ రాష్ట్రరాజధాని. హిందీ ప్రధాన భాష. పంజాబీ, ఉర్దూ ఇంకా హర్యాన్వి వంటి కొన్ని మాండలిక భాషలు మాట్లాడే ప్రజలూ ఉన్నారు.

తొలగిన దురదృష్టం!

సారవంతమైన పంటభూములు కలిగిన ఒక గ్రామంలో సంపన్నుడైన ఒకరైతు ఉండేవాడు. ఆయనకు ఏడుగురు కొడుకులు. వారిలో ఆరుగురికి పెళ్ళిళ్ళయిపోయాయి. ఏడవవాడికి మాత్రం ఇంకా పెళ్ళి కాలేదు. అన్నదమ్ములందరూ కలిసి ఐకమత్యంగా పొలం పనులు చేసుకునేవారు. దాదాపు ఏడాది పొడుగునా గోధుమ పంట బంగారంలా నిగనిగలాడుతూ ఉండేది.

ఒకనాడు వేకువజామున తండ్రి ఎప్పటిలాగే నిద్రలేచాడు. హఠాత్తుగా ఆయనకు రెండు కళ్ళూ కనిపించకుండా పోయాయి. ఈ ఆకస్మిక పరిణామానికి రైతు దిగ్భ్రాంతి చెందాడు. ఆయన కొడుకులూ, కోడళ్ళూ ఏమి చేయడానికీ తోచక విలవిలలాడిపోయారు. ఆ తరవాత కొంతసేపటికి తేరుకుని వైద్యులు, నేత్రవైద్యులు, భూతవైద్యులు



అంటూ అందరినీ తీసుకువచ్చి చూపారు. అయినా, ఏ ఒక్కరూ రైతు చూపు పోవడానికి కారణంగానీ, పోయిన చూపు మళ్ళీవచ్చే మార్గం గానీ చెప్పలేక, పెదవి విరిచి వెళ్ళిపోయారు.

కొన్నాళ్ళు గడిచాయి. ఆ ఊరికి ఒక ఫకీరు వచ్చాడు. సంత ప్రాంతంలో తిరుగుతూన్న ఆ ఫకీరును గమనించిన చిన్నకొడుకు చిన్నా, అయనకు తన తండ్రి పరిస్థితిని వివరించి ఇంటికి వెంటబెట్టుకుని వచ్చి చూపాడు. వృద్ధ రైతును కొంతసేపు పరిశీలనగా చూసిన ఫకీరు, ''ఏదో దుష్టశక్తి సోకినట్టున్నది. పోయిన కంటి చూపు మళ్ళీ రావాలంటే ఒకే ఒకమార్గం ఉన్నది. వంగదేశానికి ఆవలి సముద్రంలోని బంగారు చేప కంటిని తెచ్చి అయన కళ్ళకు తాకిస్తే మళ్ళీ చూపువస్తుంది,'' అని చెప్పి వెళ్ళిపోయాడు.

తండ్రి పెద్దకొడుకును దగ్గరికి పిలిచి సంగతి చెప్పాడు.

''నాన్నా, నాకు పెళ్ళయింది. భార్యా, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారి బాగోగులు చూడవలసిన బాధ్యత నామీద ఉందికదా? వాళ్ళను ఇక్కడ వదిలి ప్రమాదకరమైన ప్రయాణం చేయడం భావ్యం కాదు కదా?'' అన్నాడు పెద్దకొడుకు విచారంగా ముఖంపెట్టి.

ఆ తరవాత తండ్రి మిగిలిన ఐదుగురినీ పిలిచి సంగతి చెప్పాడు. ఆ ఐదుగురూ అన్నలాగే ఏవో సాకులు చెప్పి తప్పించుకున్నారు. ఆఖరికి అయన తన చిన్నకొడుకు చిన్నా కేసి తిరిగాడు. చిన్నాకు పెళ్ళికాలేదు, కనక భార్యాపిల్లల బాదరబందీ లేదు. పైగా అతనికి తండ్రి అంటే చెప్పలేనంత అభిమానం.

''నాన్నా! మీకు కంటిచూపునిచ్చే బంగారు చేపను ఇప్పుడే వెళ్ళి తెస్తాను. నన్ను ఆశీర్వదించండి,'' అంటూ తండ్రిపాదాలకు నమస్కరించి, తూర్పు సముద్రంకేసి బయలుదేరాడు.

చిన్నా అడవులూ, కొండలూ, కోనలూ దాటి ఆఖరికి వంగభూమికి ఆవల ఉన్న సముద్ర



తీరాన్ని చేరుకున్నాడు. అక్కడి జాలర్ల నుంచి ఒక పడవనూ, వలనూ తీసుకుని సముద్రంలో కొంతదూరం వెళ్ళి బంగారుచేప కోసం వల విసిరాడు. ఎంతసేపటికీ బంగారు చేప దొరకలేదు. అయినా నిరుత్సాహ పడకుండా పట్టి తీరాలన్న పట్టుదలతో అక్కడే ఉండిపోయాడు. మూడవరోజు బంగారు చేప వలలో పడింది. అతడు సంతోషంగా వలను పైకిలాగి చేపను పట్టుకోబోయాడు. అప్పుడు చేప కన్నీరు కారుస్తూ మానవ భాషలో, ''నన్ను పట్టుకోవద్దు. నేను నీకేం హాని చేశాను?'' అన్నది.

''దురదృష్టవశాత్తూ మా నాన్నకు ఉన్నట్టుండి కంటిచూపు పోయింది. నీ నేత్రస్పర్శతో అయన పోయిన చూపు మళ్ళీ వస్తుందని ఒక ఫకీరు చెప్పాడు,'' అన్నాడు చిన్నా.

''నీ తండ్రికి పోయిన చూపు రావాలి. అంతే కదా? నా కళ్ళను తన కళ్ళతో తాకకుండానే నీ తండ్రికి చూపు వచ్చే మార్గం చెబుతాను, విను. తీరానికి వెళ్ళి ఇసుక కొంత తెచ్చి నా కళ్ళకు తాకించు, ఆ ఇసుకను తీసుకుపోయి మీ తండ్రి

కళ్ళకు తాకించావంటే అయన పొల్లు న చూ మి వస్తుంది. నా మాట నమ్ము,'' అన్నది చేప.

''సరే, నువ్వు చెప్పినట్టే చేస్తాను. అయితే, నా తండ్రికి పొల్లు న చూ మిరాలేదంటే మాత్రం నిన్ను ప్రాణాలతో వదిలిపెట్టను. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి సుమా!'' అని హెచ్చరించాడు చిన్నా.

చిన్నా, చేప చెప్పినట్టే తీరానికి పోయి గుప్పెడు ఇసుక తెచ్చి, చేప కంటికి తాకించి, ఇసుకను గుడ్డలో చిన్న మూటగా కట్టి రొండిన దోపుకుని, తిరుగు ప్రయాణమయ్యాడు.

''మీ తండ్రికి చూ మిరావాలనీ, ఆయన ఆయురారోగ్యాలతో చిరకాలం జీవించాలనీ ప్రార్థిస్తున్నాను. నన్ను ప్రాణాలతో వదిలిపెడుతున్న నీ దయాగుణాన్ని నేనెన్నడూ మరువను. నీకేదైనా ఆపిద వస్తే నన్ను తలుచుకో. వచ్చి చేతనైన సాయం చేస్తాను,'' అంటూ సంతోషంగా సముద్రంలోకి వెళ్ళింది చేప.

చిన్నా కొన్నాళ్ళకు ఇల్లు చేరి, తండ్రి కళ్ళను, తెచ్చిన ఇసుకతో తాకాడు. తండ్రి నెమ్మదిగా కళ్ళు తెరిచి, ఎదురుగా నిలబడ్డ చిన్నకొడుకును ఆప్యాయంగా కౌగలించుకున్నాడు. పొల్లు న చూ మి తిరిగి రావడంతో కొత్తజన్మ ఎత్తినట్టు పరమానందం చెందాడు.

సంగతి తెలియగానే మిగిలిన ఆరుగురు కొడుకులూ, భార్యలతో సహా బిలబిలా వచ్చి తండ్రిని సంతోషంగా చుట్టుముట్టారు. వాళ్ళు తమ కళ్ళను తామే నమ్మలేకపోయారు. కొంత సేపటికి తాము చేయలేని పనిని చిన్నా చేశాడే అన్న అసూయ కొద్దీ అతడిపట్ల ద్వేషం పెంచుకున్నారు. ''అంతదూరం ఒంటరిగా ఎలా వెళ్ళి రాగలిగాడు? నిజంగానే వెళ్ళి వచ్చాడా? లేక నాటకం ఆడుతున్నాడా?'' అన్న అనుమానంతో సతమతం కాసాగారు. పైగా తండ్రికి చూ మి తెప్పించాడు గనక, ఆయన మరణానంతరం చిన్నా ఒక్కడే వారసుడై కూర్చుంటాడేమో అన్న అను

జానపద నృత్యాలు



హర్యానా జానపద నృత్యాలు ఉత్సాహభరితమైనవి; వేగవంతమైనవి. ఆయా సందర్భాలకు అనుగుణమైన అనేక నృత్యాలు ఉన్నాయి. వాటిలో ధమాల (డాఫ) నృత్యం చాలా ప్రధానమైనది. పంట కోతకు సిద్ధంగా ఉన్నప్పుడు, హోలీపండుగ సందర్భంగా ఈ నృత్యాన్ని ప్రదర్శిస్తారు. మామూలుగా మగవాళ్ళు సంప్రదాయబద్ధమైన కుర్తా, ధోతీ, రంగు రంగుల తలపాగాలు ధరించి ధమాల్ మోతకు అనుగుణంగా ఆరుబయట నాట్యం చేస్తారు. అందువల్లే దానికాపేరు వచ్చింది.



ఝుమార్ మరొక జానపద నృత్యం. 'డోలక్' సంగీతానికి అనుగుణంగా స్త్రీలు మాత్రమే ప్రత్యేకంగా నాట్యం చేస్తారు. ఈ నాట్యం చేసు వివాహితులైన స్త్రీలు నుదుట 'ఝుమార్' అనే ఆభరణం ధరించడంవల్ల దీనికాపేరు వచ్చింది.

లూర్, రాస్‌లీల, గుగ్గ, ఛాతి, ఫాగ్ మొదలైనవి ఇతర జానపద నృత్యాలు.

మానం వాళ్ళను పట్టుకున్నది. అందువల్ల చిన్నాకు వ్యతిరేకంగా కుట్ర పన్నసాగారు.

అందరికన్నా పెద్దవాడు ఒకఅడుగు ముందుకు వేసి చిన్నాతో, "దేవుడి దయవల్ల మన నాన్నగారికి మామిడి తేగలిగాము చాలాసంతోషం," అని తండ్రి కేసి తిరిగి, "నాన్నా, మామిడి తెప్పించడానికి ఫకీరు కావాలన్న చేప కళ్ళేవీ? ఎక్కడినుంచో ఇసుక తెచ్చి పోసినంతమాత్రాన మామిడి ఎలా వచ్చింది? అది కాకతాళీయం ఎందుకు కాకూడదు. మామిడి ఎలా పోయిందో అలాగే తిరిగి వచ్చి ఉండవచ్చు కదా? ఇసుకవల్లనే వచ్చిందని ఎలా చెప్పగలం?" అన్నాడు అనుమానంగా.

"వచ్చిన మామిడి మళ్ళీ పోదన్న నమ్మకం ఏమిటి? ఇసుకవల్ల ఏమయింది?" అన్నాడు రెండవవాడు.

"అంతదూరం వెళ్ళినవాడు చేపకళ్ళు ఎందుకు తేలేదు. మనందర్నీ మోసం చేశాడు!" అన్నాడు మూడో కొడుకు.

ఇలా ఒక్కొక్కరూ ఒక్కొక్క మాట అనేసరికి, తండ్రి నోరు తెరవలేక మౌనంగా ఉండిపోయాడు.

అన్నలందరూ కలిసి, "తండ్రిని మోసం చేశాడు" అని చిన్నామీద నిందమోపారు.

చిన్నా వారికి సమాధానం చెప్పకుండా మౌనంగా ఇంటినుంచి వెలుపలికి నడిచాడు. విరక్తితో ఎక్కడెక్కడో తిరిగాడు. మూడురోజులు అలా నడిచి, నడిచి వాడు ఒక అడవిప్రాంతంలో వెళుతూండగా, నక్క ఊళవేయడం వినిపించింది. చిన్నా అటువైపు తిరిగి చూశాడు. "అయ్యా! ఆపదలో ఉన్నాను. రక్షించు. వేటగాళ్ళు తరుముకుని వస్తున్నారు," అని ప్రార్థించింది రొజుతూ రొప్పుతూ వచ్చిన నక్క.

చిన్నాకు దానిమీద దయ కలిగింది. "అదిగో ఆ గోతిలో దిగిపడుకో. ఎండు పుల్లలూ, ఆకులూ వేసి గోతిని కప్పేసి వేటగాళ్ళు వెళ్ళిపోయాక పిలుస్తాను," అని చెప్పాడు.




నక్క ఒక్క గెంతున గోతిలోకి దూకి పడుకున్నది. చిన్నా ఆకులలములతో గోతిని కప్పేసి అడ్డంగా కూర్చున్నాడు. కొంతసేపటికి విల్లంబులతో అటుకేసి వచ్చిన వేటగాళ్ళు, "నక్క ఏదైనా ఇటు వచ్చిందా?" అని అడిగారు చిన్నాను.

"నక్కా? నక్కంటే ఏమిటి? ఎలా ఉంటుందేమిటి?" అని అడిగాడు చిన్నా అమాయకంగా.

"నక్కంటే కూడా తెలియదు లాగుంది ఈ దద్దమ్మకు," అంటూ వేటగాళ్ళు నక్కను వెతుక్కుంటూ హడావుడిగా వెళ్ళిపోయారు.

వాళ్ళు కనుచూపుమేరలో లేరని రూఢి చేసుకున్నాక, చిన్నా నక్కను వెలుపలికి రమ్మన్నాడు. ఒక్క ఉదుటున గోతిలోంచి పైకి ఎగిరి వచ్చిన నక్క, "సమయంలో వచ్చి నా ప్రాణం కాపాడావు. నీకేమైనా కష్టాలు వస్తే నన్ను తలుచుకో. వచ్చి చేతనైన సాయం చేస్తాను," అన్నది కృతజ్ఞతతో.

"నా కష్టాల సంగతి తరవాత చూసుకోవచ్చు. ఇప్పుడు వేటగాళ్ళు మళ్ళీ ఇటువైపు



వచ్చేలోగా వాళ్ళ కంటబడకుండా జాగ్రత్తగా ఎటైనా వెళ్ళిపో," అని నవ్వుతూ చెప్పి చిన్నా ముందుకు నడవసాగాడు.

అడవికి అవతలివైపున ఒక చిన్న రాజ్యం ఉన్నది. దాని రాజధాని చాలా విచిత్రమైన నగరం. రాజభవనంలోని యువరాణి వద్ద ఒక మాయా దర్పణం ఉన్నది. యువరాణి ఎవరినైనా తలుచుకుని అందులోకి చూస్తే వారు ఎక్కడున్నదీ దర్పణంలో స్పష్టంగా కనిపిస్తుంది. ఒకనాడు యువరాణి ఒక వింత ప్రకటన చేసింది: "మాయా దర్పణంలో తన ప్రతిబింబం కనిపించకుండా జాగ్రత్తపడే యువకుణ్ణి నేను వివాహమాడగలను. అలా చేయగలనని వచ్చి చేయలేని యువకుణ్ణి పట్టి తెచ్చి శిరచ్ఛేదం చేయిస్తాను."

ఆ ప్రకటన గురించి చిన్నాకు తెలియవచ్చింది. నగరం పొలిమేరలో మానవ కపాలాలూ, కంకాళాలూ పడి ఉండడం చిన్నా గమనించాడు. అవన్నీ యువరాణిని వివాహమాడడానికి వచ్చి, ఓడిపోయి మరణశిక్షకు గురైన యువకులవని గ్రహించాడు. అయినా, తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలన్న నిర్ణయానికి వచ్చి, రాజభవనం సమీపించి, యువరాణి దర్శనం కోరాడు.

కొంతసేపటికి యువరాణి వచ్చి, "నిబంధనలు తెలుసు కదా?" అని అడిగింది.

"తెలుసు. అన్నిటికీ సిద్ధపడే వచ్చాను," అన్నాడు చిన్నా ధైర్యంగా.

"సరే ఈ రాత్రికి ఎక్కడైనా వెళ్ళి దాక్కో. సూర్యోదయం కాగానే ఎక్కడున్నావో వెతికి పట్టి తెచ్చి నీ తల,..." అంటూ యువరాణి మాటను పూర్తిచేయకుండానే హెచ్చరించింది.

సూర్యాస్తమయం అయ్యాక చిన్నా సముద్ర తీరానికి వెళ్ళాడు. బంగారుచేపను తలుచుకున్నాడు. అది రాగానే తన సమస్య చెప్పి, తరుణోపాయం కోరాడు.

"ఆహా! ఇది సమస్యేకాదు. నేను నిన్ను నా పొట్టలో పెట్టుకుని సముద్రగర్భంలోకి వెళ్ళిపోతాను. నువ్వా మాయా దర్పణంలో కనిపించే అవకాశమే లేదు," అంటూ బంగారు చేప, అతన్ని సముద్రగర్భంలోకి తీసుకువెళ్ళింది.

ఆ సమయంలో యువరాణి మాయా దర్పణం తీసుకుని అన్ని దిక్కులకేసి తిప్పి చూసింది. కొంతసేపటికి చిన్నా ఎక్కడున్నదీ ఆమెకు కనిపించింది.

మరునాడు రాజభవనానికి వచ్చిన చిన్నాతో, యువరాణి, "ఆహా! నువ్వు చాలా ఘటికుడివి! ఎవరూ వెళ్ళలేని సముద్రగర్భానికే వెళ్ళి దాక్కున్నావు," అనేసరికి చిన్నా దిగ్భ్రాంతి చెందాడు.

"నీలాంటి ఆసక్తికరమైన వ్యక్తిని శిరచ్ఛేదం చేయడానికి ముందు మరొక అవకాశం ఇవ్వడం భావ్యం! ఏమంటావు? ఈ రాత్రికీ వెళ్ళి దాక్కో చూద్దాం!" అన్నది యువరాణి నవ్వుతూ.

ఆసక్తికర ప్రదేశాలు

ఉత్తర భారతదేశానికి సింహద్వారంగాపేర్గ గాంచిన హర్యానా పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రాచీన ఆర్యుల నాగరికతకు నిలయమైన కురుక్షేత్రం హర్యానాలోనే ఉన్నది. ఇక్కడి బ్రహ్మసరోవరాన్ని భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తార్ర. సూర్యగ్రహణ సమయంలో ఇందులో స్నానం చేయడం మహాప్రదంగా భక్తులు విశ్వసిస్తార్ర. ఆ సమయంలో సరోవరంలో స్నానం చేస్తే వెయ్యి అశ్వమేధయాగాలు చేసిన పుణ్యం సిద్ధిస్తుందని ఒక నమ్మకం. సరోవరం చుట్టూ చాలా దేవాలయాలు ఉన్నాయి. భారత కురుక్షేత్ర సంగ్రామం ఈ ప్రదేశంలోనే జరిగినట్టు చెబుతారు.

ఈ సారి చిన్నా అడవిని సమీపించి నక్కను తలుచుకున్నాడు. నక్క రాగానే సమస్యను వివరించి, సాయం అర్థించాడు.


''విచారించకు. నావల్లనైనసాయం చేస్తాను,'' అంటూ నక్క అడవిలోకి వెళ్ళి, మిత్రులందరినీ సమావేశపరిచి చిన్నా సమస్యను గురించి ఆలోచించింది. అడవి సమీపం నుంచి రాజభవనంలోని యువరాణి పాన్పు కింది వరకు సొరంగం తవ్వాలనీ, అక్కడ చిన్నాదాక్కునేలా చేయాలనీ అవి నిర్ణయించాయి. అలా చేస్తే చిన్నా ప్రతిబింబం మాయా దర్పణంలో పడే అవకాశం లేదు కదా!

చకచకా సొరంగం తవ్వనారంభించాయి. నక్క చెప్పినట్టే చిన్నా సొరంగం గుండా వెళ్ళి యువరాణి పాన్పు దిగువ గుట్టుచప్పుడు కాకుండా దాక్కున్నాడు. యువరాణి నిద్రలేచి, మాయా దర్పణాన్ని తీసుకుని ఒక్కొక్క దిక్కుగా తిప్పి చూసింది. కాని, తన పాన్పు కిందికేసి తిప్పి చూడలేదు. ఎన్నిసార్లు తిప్పి చూసినా యువకుడి జాడ తెలియకపోయే సరికి విస్మయంచెందింది. ఇక ప్రకటించిన విధంగా ఆ యువకుణ్ణి వివాహమాడక తప్పదన్న నిర్ణయానికి వచ్చింది. చిన్నా రాకకోసం ఎదురు చూడసాగింది.

మరికొంతసేపటికి చిన్నా అక్కడికి వచ్చాడు. యువరాణి మందహాసం చేస్తూ అతనికి ఎదురు వెళ్ళి,''నువ్వుగెలుపొందావునేను ఓడిపోయాను,'' అన్నది సిగ్గుతో తల దించుకుంటూ. మరునాడే వాళ్ళిద్దరికీ వివాహం జరిగింది. ఆ తరవాత, చిన్నా,యువరాణిని వెంటబెట్టుకుని తన గ్రామానికి బయలుదేరాడు.

చిన్నాను చూడగానే అతని తండ్రి పరమానందం చెందాడు. ఆయన కంటిచూపు బాగానే ఉంది. అన్నలు తాము చేసిన పనికి పశ్చాత్తాపపడి, తమ్ముడికి క్షమాపణలు చెప్పుకున్నారు.

తండ్రిఆస్తిపాస్తులను అన్నలకు అప్పగించి, తండ్రిని వెంటబెట్టుకుని చిన్నా, సతీసమేతంగా తన రాజ్యానికి బయలుదేరాడు.





కాబోయే అల్లుడు

సౌవు నాధపిుఠంలో మఊడే భాను వు తికి కంగార్తు, తొందరపాటు ఎక్కువ. ప్రితి చిన్న విషయానికీ ఆమె ఆందోళన పిడ్తు తూ ండేది. భర్త కర్తు ణాకరం ఇందు కు పై ర్తిగా వ్యతిరేకం. ఏ విషియా న్నర్తు నా బాగా ఆలోచించి ఆచి తూ చి వూ ట్లాడేవాడ్తు. ఎంతటి గడ్డుసివు స్యి గు రించయినా సరైన నిర్ణయం తీసుకోగల తెలివితేటలు గలవాడ్తు.

ఈ దంపిత్తు లను పేళ్ళీడు కొచ్చిన కూత్తు ర్తు న్నది. ఆమె పేళ్ళి విషయమై ఎప్పిడూ ఆదు ర్దాపిడు తూ ండే భాను వు తి, భర్తతో, ''అవ్మా మ్మర్తు కి త్వరగా సింబంధం చూ డండి. ఎంతచెప్పీనా మీ కు చీ వు కుట్టినట్టర్తు నా లేదు. దాని వయసు ఇర్తవై దాటిపోతున్నది,'' అంటూ పోర్తు తూ ండేది.

దానికి కర్తు ణాకరం తాపెగా, ''అవ్మా మ్మర్తు పేళ్ళి విషియు ం గు రించి నేనాలోచించడం లేదన్తు కోకు. నాకు శ్రద్ధలేదన్తు కోకు. అర్తు నా, ఎందు నా తొందరపాటు కూడదు కదా?'' అనేవాడ్తు.

ఈ పిరిస్థిత్తు ల్లో, ఒకనాడు భాను వు తి గ్రావంంలోని బంధువుల ఇంటికి వెళ్ళి, తిరిగి వస్తూనే, కర్తు ణాకరంతో, ''ఇదు గో, ఈ సింగతి విన్నారా? వు న గ్రావు శివాలవు ం పిక్కన మణ్ణ భక్తుల విడిది వు ండపింలో రెండు రోజుల క్రితం ఒక స్వావీ జీ వచ్చి దిగాడట. వు నం కోరిన కోరికకు ఆయు న 'తథాస్తు' అంటే, ఆ కోరిక సిఫిలం అర్తు పొ తు ందని జనం చె ప్పికుంటు న్నార్తు. ఐతే, ఒకర్తు కేవలం ఒక కోరికే కోరాలట!'' అని చెప్పింది.

''అలాగా! చాలా సింతోషం. ఆస్వావీ జీ లోకంపొకడ తెలిసీన వు ంచిజ్ఞాని అర్తు మూటాడ్తు!'' అని కర్తు ణాకరం చిన్నగా నవ్వి వై ర్తు కున్నాడ్తు.

ఆ సాయు ంత్రం భాను వు తి, స్వావీ జీని దర్శించడానికి వెళ్ళింది.

స్వావీ జీ ఆవె న్తు, ''ఏం కోరిక కోరడానికి వచ్చావు, బిడ్డా!'' అని ప్రశ్నించాడు మృదువైన కంఠస్వరంతో.

మాచిరాజు కామేశ్వరరావు

భాను వు తి కంగారు పడింది. ఏం కోరిక కోరాలో చప్పున తేల్చుకోలేకపోయింది. కొంచెంసేపు ఆలోచించి, ''స్వామీ, నేను కాపురానికి వచ్చిన కొత్తలో, డబ్బు ఇబ్బందులతో ఎన్నో కష్టాలు పడ్డాను. నా కూతురు కు కోటీశ్వరుడు భర్తగా లభించాలని ఆశీర్వదించండి,'' అన్నది.

స్వామీ జీ మందహాసం చేసి, ''కోట్లు వుంటే చాలా? అతనికి సంతానయోగం లేకపోతే, ఆస్తి అంతా పరులపాలే గదా!'' అన్నాడు.

భాను మతికి అది నిజమనిపించి, ''అయితే, సంతానయోగం వున్న అల్లుడిని అనుగ్రహించండి,'' అన్నది.

''సంతానయోగం మాటే సరిపోతుందా? అతను మీ అమ్మాయిని ప్రేమగా చూసుకోవద్దా?'' అని అడిగాడు స్వామీ జీ.

భాను మతి పరిపరివిధాలుగా ఆలోచిస్తూ, ''మా అమ్మాయిని చాలాప్రేమగా చూసుకునేవాడే, ఆమెకు భర్తగా వచ్చేలా చేయండి,'' అన్నది.

''అతను ప్రేమగా చూడవచ్చు! మీ అమ్మాయి కి అతనంటే ఇష్టం లేకపోతే కాపురం సుఖంగా సాగదు కదా. అతను అనాకారి అయ్యే మాటే, మీ అమ్మాయి కి అతడి మీద అయిష్టం ఏర్పడవచ్చుగదా?'' అన్నాడు స్వామీ జీ.

భానుమతికి ఆలోచనలతో తల వేడెక్కిపోయి, ఎటూ తేల్చుకోలేక, ''అందగాడు పూరుషుడు అయ్యేలా కరుణించండి,'' అన్నది.

''అందగాడు అల్పాయుష్కుడైతే ప్రయోజనం ఏమిటి?'' అన్నాడు స్వామీ జీ.


''స్వామీ! నాకు వరం ఏమని కోరాలో పాలుపోవడంలేదు. రేపుమా ఆయన నను పంపిస్తాను. వరం ఆయనకే ప్రసాదించు,'' అంటూ భాను మతి హడావుడిగా ఇంటిదారి పట్టింది.

ఆ మర్నాడు ఆమె పోరు భరించలేక, స్వామీ జీని చూడవచ్చాడు, కరుణాకరం.

''వరం కోరుకో, బిడ్డా!'' అన్నాడు స్వామీ జీ.

''మా అమ్మాయి కి అన్నివిధాలా తగిన వాడిని వరుడిగా ఆశీర్వదించండి!'' అని కోరాడు కరుణాకరం.

''తథాస్తు!'' అంటూ చిరునవ్వు చిందించాడు స్వామీ జీ.



మనదేశం గురించి తెలుసుకుందాం

1. మన దేశంలో మొట్టమొదటి విద్యుత రైలు కల్యాణ్–పూణేల మధ్య నడిచింది. ఆ రైలుకు పెట్టిన పేరు:
   ఎ) కల్యాణ్ రాణి
   బి) పూణే ఎక్స్‌ప్రెస్
   సి) డెక్కన్ క్వీన్
   డి) వింధ్య రాణి
2. 'విస్పరింగ్ గ్యాలరీ' సందర్శించడానికి మనం ఎక్కడికి వెళ్ళాలి?
   ఎ) గోల గుంబజ (బిజాపూర్)
   బి) హవామహల (జైపూర్)
   సీ) అజంతా గుహలు (ఔరంగాబాద్)
   డి) తాజమహల (ఆగ్రా)
3. ఫిల్మ్‌సిటీ ఏ నగరంలో ఉన్నది?
   ఎ) న్యూఢిల్లీ బి) కాన్పూర్
   సీ) హైదరాబాద్ డి) గౌహతి

5. ఈ చిత్రానికి సంబంధించిన విచిత్రం ఏమిటో చెప్పగలరా?



6. ఇప్పుడు భారతరైల్వే 150 వ సం. వేడుకలు జరుపుకుంటున్నది. ఈ సందర్భంగా రూపొందించిన 'మస్కట్' పేరేమిటో చెప్పగలరా?
   ఎ) అప్పు బి) భోలు
   సీ) ఛోటు డి) భాలు

(సమాధానాలు వచ్చే సంచికలో)



4. ఈ వ్యక్తి ఎవరో గుర్తించగలరా? ఒక భారతీయుడితో కలిసి ఒక విలక్షణమైన కార్యాన్ని సాధించాడు. దానిని ఇటీవల వాళ్ళ కొడుకు అనుసరించాడు.

మే క్విజ్ సమాధానాలు

1. సీవ్లా.
2. గోదావరి.
3. ఢిల్లీలోని 'ఇండియా గేట్' వద్ద నీళ్ళు లేమాసిప్రుద్రం, ఆధునిక భవనసిప్రు దాయ్రం ప్రుంబాయ్రులోని 'గేటవే ఆఖ ఇండియా' వద్ద కనిపించే దృశ్యం.
4. గంగానదిపై ధృగా నిర్మించబడి ఉన్న 'హౌరా బ్రిడ్జి' (వంతెన).
5. సీవ్లా.



విఘ్నేశ్వరుడు

శత ంజయ్ఘు ఢు ఎలు కతో చళు కవర్మను ఢూ రంగా చిన్న ఇంటికి తరివు, ''వ్రమ్వా, వూ వు ధ్య ఉండవలసీనవాడివి కామూనీ ఎలు క వాహినుడైన విఘ్నేశ్వర భక్తికి తగ్గట్టు,ఆ వాహ నంజాతిదే నీకు తగ్గ ఇల్లాలు! నీ ఇల్లాలు అపూ ర్యంపిశ్యగా ఎవరికీ కనపిడకుండా ఉండే అంతఃపురకాంతగా ఉండడానికి ఇంటి నిండా ఎలు క బిలాలు ఉన్నవిలే!'' అంటూ ఎకసక్కెం చేశాఢు.


చళు కుఢు తండ్రి వూ టలకు ప్రశాంతంగా, ''తండ్రి, కు వూ రు లందరికీ పెళ్ళిచేయ్యు డ మనేది చాలా గొప్ప విషయం! ఎవరికెవ్వరో అది ఏ నాడో రాసీపెట్టింది అంటార్ర. వు స చేతు ల్లో ఏవీ లేదు! అంతా ఆ విఘ్నేశ్వరు ని ఇచ్ఛ కదా!'' అన్నాఢు.

చళు కుఢు ఉత్తవు గ్రంథాలన్ర చదు వుతూ న్నప్పుఢు చు శ్రీ క పిక్కనే చేరి వింటూ ండేది. చళు కుఢు విఘ్నేశ్వర ణ్ణి అర్చిస్తున్నప్పుఢు నోటితో చిన్న చిన్న మిఠాయీలు అందించేది. చళు కుఢు తిన్న తర్వాత పేడితేనే తినేది. అలా కాలం గఢు స్తూండగా వినాయ్య కచవితి దగ్గిరికి వచ్చింది.

అందరూ ఇళ్ళకు వెల్లవేసి ధాన్యాలు దంచు కొంటు న్నార్ర. చు శ్రీ క రాత్రికి రాత్రి ఎలు కలన్నిటినీ పిలిచింది. ఎలు కలు తోకలు వు ంచి ఇంటి గోడలకు స్తి న్నం కొట్టార్ర. పళ్ళతో పైపొట్టు వొలిచి ధాన్యాన్ని మెరికల్లా బియ్య్యం చేశార్ర.

వినాయ్య కచవితి ఉదయూ న చళు కుని పదినల్ల స్వయ్య ంగా నదీతీరానికి వెళ్ళి బంగార్ర బిందెలతో నదీజలాన్ని నెత్తినెత్త్త కొని వస్తున్నార్ర.

అది చూ సీ చళు కుఢు కొద్ది విచారం కనబరిచాఢు.



చటుక్కున వెంటనే బిందెలో దూరి దొర్లించుకుంటూ నదీతీరాన్ని చేరుకుని ఇవతలకొచ్చి కొండంత బిందెనూ, పొంగిపొర్లి ప్రవహిస్తూన్న నదిని ఒకసారి తేరిపార చూసి ఒక్క క్షణం హతాశురాలై, "బిందెనైతే దొర్లించుకొచ్చాను గాని, నీళ్ళలా ముంచగలను? బిందెతో ఎలా మోసుకెళ్ళగలను? అవివేకురాల్ని, పనికిమాలినదాన్ని, నేనెందుకు బ్రతికి?" అని అనుకుంటూ వేదనతో తలను అక్కడున్న రాతికేసి బలంగా కొట్టుకోసాగింది.

విఘ్నేశ్వరుడు అక్కడ ప్రత్యక్షమై, ఎలుకను చేతితో ముద్దుగా నిమిరాడు. శాపవిమోచనమై ఎలుకరూపు మాయమై దేవకాంత కళ్యాణకింకిణి నిజరూపంతో విఘ్నేశ్వరుడి పాదాలమీద భక్తితో ప్రణమిల్లి, అనేకవిధాల స్తుతించింది. విఘ్నేశ్వరుడు సంతోషించి కళ్యాణకింకిణిని ఆశీర్వదించి అంతర్ధానమయ్యాడు.

కళ్యాణకింకిణి నీళ్ళ బిందెను తలకెత్తుకొని వయ్యారంగా నడిచి వెళ్తూంటే, దారి పొడుగూతా ప్రజలు బొమ్మల్లాగ నిల్చుని చూస్తూ, "ఎవరీ దేవసుందరి? ఎవరింటికి వెళ్తున్నది?" అని విస్తుపోయారు.

చక్రవర్మ వదినలు కళ్యాణకింకిణి తమ చిన్నమరిది ఇంటిలోకి వెళ్ళడం చూసి, ముఖాలు వేలాడదీసుకున్నారు.

శతంజయుడు తన అజ్ఞానానికి తనే సిగ్గుపడి, చక్రవర్మను సతీసమేతంగా రాజమందిరానికి తోడ్కొని వచ్చాడు.


చక్రుని అన్నలు తండ్రితో, "మాకూ అలాంటి ఎలుకలతోనే ఎందుకు పెళ్ళిళ్ళు చేయలేదు? అలా చేసిఉంటే మాకూ అప్సరసలే తయారై వచ్చి ఉండేవారు కదా!" అని గద్దించి అడిగారు.

ఇటువంటి తెలివిమాలిన కొడుకుల కోసమా నేను సర్వశక్తులూ ధారపోసి సామ్రాజ్యాన్ని ఆర్జించిపెట్టింది! అని శతంజయుడు విరక్తిపొంది తపస్సు చేసుకోడానికి అరణ్యాలకు వెళ్ళిపోయాడు.

చక్రవర్మ అన్నలు అసంతృప్తి, పరస్పర ద్వేషాలతో కలహించి యుద్ధాలు చేసి కొట్టుకు చచ్చారు.

ఆ తరవాత కొన్నాళ్ళకు ఎంత వద్దంటున్నా వినక, ప్రజలు చక్రవర్మను తమ రాజుగా ప్రకటించుకున్నారు. చక్రవర్మ పాలనలో ప్రజలు ఏ కొరతా లేకుండా సుఖశాంతులతో జీవించారు.

చక్రవర్మ కళ్యాణకింకిణి పేరున కళ్యాణి అనే మరొక గొప్పనగరాన్ని నిర్మించాడు. అతనికి కళ్యాణకింకిణి వలన నలుగురు పుత్రులు



కలిగారు. వారు చాళుక్యులుగా పిలువబడ్డారు. ఆ విధంగా చాళుక్యరాజ వంశాలకు మూలపురుషుడైన చళుకవర్మ కాలంలో వాతాపీనగరం అనేక దేవాలయాలతో, ప్రాకారాలతో శోభిల్లింది. కళలకు కాణాచిగా, విద్వాంసులకు పండితులకు ఆటపట్టుగా, భూతలస్వర్గం అనిపించుకుంది. నగరాధిదేవతగా విఘ్నేశ్వరుడు ఆరాధింపబడ్డాడు. ఉత్కృష్టశిల్పానికి ప్రామాణికమైన ఆలయ మంటపశిల్పాన్ని చూడ్డానికి దేశం నలుమూలల నుంచీ రాజులు మొదలుకొని సామాన్య యాత్రికుల వరకూ ఎల్లప్పుడూ వస్తూండేవారు.

చాళుక్యులు నాలుగు దిక్కులా రాజ్యాలు ఏర్పరుచుకొని పాలించారు. చాళుక్యవంశ రాజులు శాఖోపశాఖలుగా దేశమంతటా వ్యాపించి రాజ్యాలు ఏలారు. వాతాపీనేలినవారు వాతాపీచాళుక్యులనీ, కళ్యాణినగరాన్ని పాలించినవారు కళ్యాణిచాళుక్యులనీ, వేంగినేలినవారు వేంగీచాళుక్యులనీ, తూర్పు చాళుక్యులు, పశ్చిమ చాళుక్యులు, సౌరాష్ట్ర చాళుక్యులుగా పేరొందారు. కాలక్రమాన వాతాపీని బాదామి అని కూడా వ్యవహరించారు.

విఘ్నేశ్వర వినోద గాథలు

వాతాపీగణపతిగా విఘ్నేశ్వరుడూ, విఘ్నేశ్వర క్షేత్రంగా వాతాపీ నగరమూ దేశాంతరాలకు మారుమ్రోగుతున్న కాలంలో, పావనమూర్తి అనే పండితుడు సాయంకాలాల్లో వాతాపీ గణపతి ఆలయ మంటపంలో పిల్లలకు విఘ్నేశ్వరుడికి సంబంధించిన కథలను చెపుతూండేవాడు.


మంటపం గోడలపై విఘ్నేశ్వరుడి గాథలు చిత్రాలుగా చిత్రితమై ఉన్నాయి. ఆ చిత్తరువుల్లో వినోదకరమైన ఒక చిత్రాన్ని ఒక పిల్లవాడు గురువుకు చూపించి ఆ కథ చెప్పమన్నాడు.

పావనమూర్తి కథ ప్రారంభించాడు:

ఒక నగరంలో సత్యశర్మ, లోభగుప్తి ఇరుగుపొరుగున ఉండేవారు. లోభగుప్తి అసలు పేరు లాభగుప్తి. కాని అతని లోభితనానికీ, అత్యాశకూ ఊళ్ళోవారంతా లోభగుప్తి అనే స్థిరపరిచారు.

సత్యశర్మ, లోభగుప్తి రోజూ శివాలయానికి వెళ్ళేవారు. సత్యశర్మ గర్భగుడిలోకి వెళ్ళే దారిలోనే ఉన్న విఘ్నేశ్వర విగ్రహం ముందు ప్రణమిల్లి స్తోత్రగానం చేశాక శివదర్శనం చేసుకొని వెళ్ళేవాడు.

లోభగుప్తి గర్భాలయం ప్రవేశిస్తూనే శివలింగం ముందు సాగిలపడి కోటిలాభాలు చేకూర్చమని చాలాసేపు ఇలాగే ధ్యానిస్తూండేవాడు.



ఒకనాడు సిత్యశర్మ శివదర్శనం చేసుకొని వెళ్తూండగా, లోభగుప్తుడు వస్తూన్న సమయంలో నంది విఘ్నేశ్వరుడితో, ''విఘ్నేశ్వరా! నీ భక్తుడు సిత్యశర్మ చాలా డబ్బు అవసరంలో ఉన్నాడు. అతణ్ణి ఆదుకోవలసిన అవసరం లేదా?'' అన్నాడు.

''ఔనౌను, నందీ! తప్పక ఆదుకుంటాను. ఈ సాయంకాలానికి అతనికి వెయ్యి వరహాలు అందిస్తున్నాను. సిత్యశర్మ ఇంట్లో శుభ కార్యం నిర్విఘ్నంగా జరుగుతుంది!'' అని విఘ్నేశ్వరుడు అన్నాడు.

రాతి విగ్రహాలు మాట్లాడుకుంటున్న మాటలు ఆశ్చర్యంతో లోభగుప్తుడు విని, క్షణం ఆలస్యం చేయకుండా పరుగు పరుగున సిత్యశర్మ ఇంటికి వెళ్ళి, ''శర్మా, నువ్వేదో అవసరంలో ఉన్నట్టుంది. ఐదు వందల వరహాలు ఇస్తాను, తీసుకో!'' అని చెప్పి వెళ్ళి డబ్బు తీసుకొచ్చాడు.

సిత్యశర్మ, ''అయ్యా గుప్తగారూ! నిన్ననే కదా అసలు వడ్డీలతో మీ రిచ్చిన రుణం తీర్చక పోతే ఇల్లు ఖాళీచేయమని చెప్పారు. ఈ అయిదు వందలూ ఎలాగ తీర్చగలను?'' అన్నాడు.

లోభగుప్తుడు, ''అదా నీ సందేహం! ఈ ఐదు వందలు తీసుకుని సాయంకాలానికి నీకు లభించిన మొత్తం ఎంతయితే అంత నాకు ఇస్తే చాలు!'' అన్నాడు.

సిత్యశర్మ తటపటాయిస్తూంటే, అతని భార్య, ''ముందు ఆ ద్రవ్యాన్ని తీసుకోండి, అవతల పెళ్ళివారు చాలా ముందే కూర్చుని ఉన్నారు!'' అని ప్రోత్సహించింది.

సత్యశర్మ కుమార్తెకు అప్పుడే పెళ్ళి కుదిరింది. వరుడి తల్లీ తండ్రీ అయిదు వందల వరహాల విలువచేసే నగలు పిల్లదానికి పెట్టాలని పట్టుబట్టారు.

సిత్యశర్మ లోభగుప్తుడితో, ''అయ్యా, సాయంకాలానికి నాకు లభించింది ఇవ్వడానికి నాకెలాంటి అభ్యంతరమూ లేదు. కాని, అలా లభించే ఆస్కారం ఏదీ లేదు ...'' అంటూ నసుగుతూంటే, లోభగుప్తుడు, ''అదంతా వదిలెయ్యి, మనం ఇరుగు పొరుగు వాళ్ళం! ఇప్పుడు నేనిస్తే తర్వాత నువ్విస్తావు! ఈ మాత్రం దానికి మొహమాటపడకు!'' అంటూ ఐదు వందల వరహాల మూట సిత్యశర్మ చేత పెట్టాడు. సిత్యశర్మ సిత్యసంధుడని లోభగుప్తుడికి బాగా తెలుసు.

సాయంత్రం ఔతున్నదికాని సిత్యశర్మకు ఏ వరహాలూ అందినసూచన కనిపించలేదు. లోభగుప్తుడు కంగారుపడుతూ దేవాలయానికి పరుగెత్తి, విఘ్నేశ్వర విగ్రహం తొండం

పట్టుకొని లాగుతూ, "ఏమయ్యా, విశ్వేశ్వరా! సత్యశర్మకు వెయ్యి వరహాలు త్వరగా ఇప్పించు మరి..." అని అంటూ ఉండగా అతని అరచేతులు తొండు సింధు నఇరు క్కుపొర్లు తీస్తు రాకుండా తొండు వు రింత గట్టిగా బిగించి నొక్కి పెట్టింది.

నొప్పితో లోభగుప్తుడు కిరకిరలాడిపోతూ ఉంటే, "సత్యశర్మకు వెయ్యి వరహాలు ఎంత త్వరగా నువ్వు ఇప్పిస్తే అంత త్వరగా నీకు విడుదల!" అని విగ్రహం నుండి గొంతు వినిపించింది.

లోభగుప్తుడు రెండో చేత్తో నెత్తి నోరూ బాదుకుంటూ, "అన్యాయం దేవుడా, అన్యాయం! ఐదు వందలు ముందే ఇస్తిని గదా!" అని పెడబొబ్బలు పెట్టాడు.

"అదా సంగతి! ఐదువందలు ఇచ్చి వెయ్యి మిత్చుకొని పు నాయూ సింగా అల్లు ధ వందల వరహాలు కాజేద్దామని ఎత్తువేశావన్నమాట! ఆశాపాతకుడా, నీ దురాశకు ప్రాయశ్చిత్తంగా సత్యశర్మకు మిగతా ఐదు వందలూ ఇవ్వడమే గాకుండా, అతడికిచ్చిన రుణాన్ని చెల్లు పెట్టి, అతని కుమార్తె వివాహం నీ స్వంత ఇంటి పెళ్ళిలాగ జరిపించు! అప్పుడే నీకు విడుదల!" అని విశ్వేశ్వర విగ్రహం నుంచి గంభీర గర్జన వినిపించింది.

లోభగుప్తుడు ఉణాలవీ ద తనవారిని పిలిపించి, సత్యశర్మకు మిగతా ఐదు వందల వరహాలూ ఇప్పించి, అతని రుణానికి చెల్లు పెట్టించి, అతని కూతురు పెళ్ళి ఖర్చంతా పెట్టుకుంటానని ప్రమాణం చేశాకనే అతని చెయ్యి ఇవతలికి వచ్చింది.

లోభికి మంచి శాస్తి జరిగిందని ఊరు ఊరంతా చెప్పుకున్నారు.



లోభగుప్తుడు సత్యశర్మ కుమార్తె వివాహాన్ని స్వంత కూతురు వివాహంలాగ వైభవంగా జరిపించాడు. అప్పటినుంచి బుద్ధి తెచ్చుకొని లోభగుణాన్ని విసర్జించి, అన్యాయంగా ఆర్జించిన ఆస్తిని ధర్మకార్యాలకు వినియోగించి, విఘ్నేశ్వరుడి దయకు పాత్రుడై, గొప్ప ధార్మికుడని పించుకున్నాడు.

కథ ముగించి పావనమిత్ర విఘ్నేశ్వర ప్రసాదాన్ని తెచ్చి పిల్లలకు పంచాడు. పిల్లలు ప్రసాదాన్ని నోట్లో వేసుకొని ఆనందంగా కేరింతాలు కొడుతూ ఇళ్ళకు పరుగెత్తారు.

మరొక సాయంత్రం ఒక బాలిక మంటపం గోడలపైగల మరో అందమైన చిత్రాన్ని చూపించి కథ చెప్పమన్నది. పావనమిత్ర ప్రారంభించాడు:

కళ్యాణినగరంలో కలహకంఠి అనే ధనికురాలు, కోడలు పుట్టింటి నుంచి ఎక్కువగా నగలు పెట్టుకురాలేదని సాధించి రాచి రంపాన పెట్టి పెట్టి, చివరకు నిర్దాక్షిణ్యంగా వెళ్ళగొట్టింది.

కలకంఠి అని నామకరణం చేయబడినప్పటికీ కలహకంఠిగా పేరు పొందిన ఆ ధనిక అత్త కోడలు సౌదామిని, పుట్టెడు దుఃఖంతో పుట్టింటికి బయలుదేరి దారి తప్పి అరణ్యంలో పడి, ఆకలితో అలమటించిపోతూ ఒక వెలగచెట్టు దగ్గర పడిపోయింది.

తను పుట్టినింటికెళ్ళి కూడా ప్రయోజనం లేదు. తన పెళ్ళికి చేయించిన నగలకే తండ్రి అప్పులపాలయ్యాడు. మరి నగలు పెట్టలేడు. అంచేత ఆ కీకారణ్యంలో చావడమే మేలు! అనుకుంటూండగా చెట్టు నుండి ఒక వెలగపండు రాలి దొర్లుకుంటూ, అందుకోమన్నట్లు ఆమె చేతి దగ్గర ఆగిపోయింది. దాన్ని పట్టుకొని సౌదామిని లేచికూర్చుంటుండగా భూమి అదిరేలాగ ఒక పెద్ద ఏనుగు పరుగున రావడం కనిపించింది.

సౌదామినికి చిన్నతనం నుంచీ విఘ్నేశ్వరుడిపై గొప్ప భక్తి విశ్వాసాలు కలవు. విఘ్నేశ్వరుణ్ణి తలచుకొని ఏనుగు పాదాల కింద పడి చావాలని ఎదురు వెళ్ళింది. ఏనుగు తక్కున ఆగిపోయింది.

ఏనుగు సౌదామిని చేతిలో ఉన్న వెలగపండును తొండంతో తీసుకొని నోట వేసుకొని, దీవిస్తున్నట్లుగా తొండంతో సౌదామిని తల నిమిరి, చెయ్యి పట్టుకొని తిన్నగా ఒక పెద్ద గుహ దగ్గిరికి తీసుకెళ్ళింది.





బ్రహ్మరాక్షసి పెంపుడు చిలక

వీరాస్వామి ఇంతింతనరాని అమాయకుడు, తగని మొహమాటం మనిషి. తనకు నష్టం కలిగే సమయాల్లో కూడా ఎదటివాళ్ళతో కాదని గట్టిగా మాట్లాడలేడు. నాలుగు మూగజీవాలను పెట్టుకుని, పాలవ్యాపారం చేస్తూ భార్యా, కూతురుతో గుట్టుగా కాలం గడుపుతున్నాడు.

అతడి పైరింటి పక్కన, ఒక పాతకాలపు పెంకుటిల్లున్నది. ఆ ఇంట్లోకి కనకయ్య, కనకమ్మ అనే దంపతులు కొత్తగా అద్దెకు దిగారు. వాళ్ళు బహు గడ్డు మనుషులు, దేవాంతకులు. వచ్చిన నాలుగు రోజులలోనే, వాళ్ళు వీరాస్వామి అమాయకత్వాన్ని గ్రహించి, అతడిచేత అడ్డమైన చాకిరీ చేయించడం ప్రారంభించారు. వీరాస్వామి పట్నంలో పాలు అమ్మాక, వాళ్ళకు కావలసిన వెచ్చాలు, సరుకులు తీసుకురావాలి. తెల్లవారాక రోజూ క్రమం తప్పకుండా వాళ్ళ పెరడు శుభ్రం చేయాలి. అప్పుడప్పుడూ బావిలోంచి నీళ్ళు తోడాలి.

ఇలా ఉండగా, వీరాస్వామి కూతురుకు పెళ్ళి సంబంధం కుదిరింది. కంచిలో చీరలు కాస్త చవగ్గా దొరుకుతాయని, పెళ్ళికి పట్టు చీరల కోసం, అక్కడికి ప్రయాణం పెట్టుకున్నాడు వీరాస్వామి.

వీధి అరుగు మీద, పడకకుర్చీలో కూనిరాగాలు తీస్తున్న కనకయ్య సంగతి తెలుసుకుని, "చేత్తోనే మా ఆవిడకు ఒక పట్టుచీర తీసుకురా. డబ్బు తర్వాత ఇస్తాలే," అన్నాడు.

కంచిలో వీరాస్వామి, కనకమ్మ కోసం కూడా పట్టుచీర కొన్నాడు. ఇంటికి తిరిగి వస్తున్న వీరాస్వామిని గుమ్మంలోనే ఆపి, కనకయ్య, అతడి దగ్గరవున్న పట్టుచీరలలో బాగున్న చీరను తీసుకుని, "ఈ రోజు శుక్రవారం! మా ఆవిడ భోషాణంలోంచి డబ్బు తీయదు. డబ్బు రేపు తీసుకుందువుగాని," అన్నాడు.

నండూరి మాధవి



ఆ తర్వాత నాలుగు రోజులు గడిచినా, వీరాస్వామి కి చీర డబ్బు పుట్టలేదు. కూతురు కు గాజులు చేయించవలసి ఉన్నది. ఆ అవసరంలో వీరాస్వామి, కనకయ్య ఇంటి తలుపు తట్టి, "ఖర్చులో ఉండి అడగక తప్పడం లేదు. పట్టుచీర తాలూకు ఐదు వందల రూపాయలు ఇప్పించండి!" అన్నాడు చేతులు నులుముకుంటూ.

కనకయ్య చరచరా లోపలి గదిలోకివెళ్ళి, చీర తెచ్చి నేలకేసి కొడుతూ, "నీకూ నీ చీరకూ ఒక నమస్కారం! మా ఆవిడకు నువ్వు తెచ్చిన చీర బొత్తిగా నచ్చలేదు పట్టుకెళ్ళు," అన్నాడు కోపంగా.

ఇది విన్న వీరాస్వామి భార్య దిగాలు పడిపోయి, "చేసేదేముంది? పెళ్ళి దగ్గర పడుతోంది. మనకు డబ్బు వెంటనే కావాలి. కంచికి వెళ్ళి, మనం ఎరిగివున్న దుకాణదారే గనక చీర తిరిగి ఇచ్చేసి, డబ్బు తీసుకురా," అని చెప్పింది.

వీరాస్వామి అప్పటికప్పుడు, మామూలుగా వెళ్ళే రహదారిమీదుగా కాక, త్వరగా వెళ్ళి రావచ్చునుకుంటూ, అడవిదారిన కంచికి బయలుదేరాడు. అడవి మధ్యలో ఒకచోట, పట్టపగలే చీకటిగా వుండే పెద్ద మర్రిచెట్టు గుబురు కొమ్మలలో ఒక బ్రహ్మరాక్షసి కాపురం ఉంటున్నది. అది ప్రతి ఊడలను ఊయలగా కడుతూ, మధ్యమధ్య రకరకాల జంతువుల తోళ్ళకు రంగులు వేస్తూ, కూతురు పెళ్ళి పనుల్లో నిమగ్నమై వున్నది.


అది వీరాస్వామి ని చూస్తూనే కళ్ళెర్రచేసి, "ఔరా, కలికాలం! పట్టపగలే, నా అంత బ్రహ్మరాక్షసి నివసిస్తున్న ఊడలమర్రికేసి వచ్చావు. నువ్వేమైనా దుస్సాహసివా లేక అమాయకుడివా?" అన్నది.

వీరాస్వామి, బ్రహ్మరాక్షసిని చూస్తూనే గజగజలాడుతూ, చేతులు జోడించి, "రాక్షసమ్మా, నన్నేం చేయకు. ఒక్కగానొక్క కూతురు పెళ్ళిపనుల్లో వున్నాను," అంటూ జరిగింది చెప్పి, "పట్టుచీర తిరిగి ఇచ్చి డబ్బు తెచ్చుకునేందుకు కంచికి వెళుతున్నాను. త్వరగా చేరాలన్న ఆదుర్దాలో, ఈ అడవి మార్గాన వచ్చాను," అన్నాడు.

బ్రహ్మరాక్షసి, వీరాస్వామి మాటలకు ఏదో అనబోయేంతలో, చెట్టుమీది నుంచి, పెళ్ళికూతురు అలంకరణలో వున్న దాని కూతురు ఫెళఫెళమంటూ కిందికి దూకి, వీరాస్వామి చేతి సంచీలో వున్న పట్టుచీర తీసి చూసి, తల్లితో, "అమ్మా, ఈ పట్టుచీర ఎంత బావుందో చూశావా? దుప్పిచర్మం

బంధువులు పెళ్ళిలో దీన్ని కట్టుకుంటే చూసి వాళ్ళ కళ్ళు మెరమెరలాడిపోతాయి. ఇతడికి చీర ఖరీదు ఇచ్చేసి తీసుకుందాం," అన్నది సంతోషంగా.

బ్రహ్మరాక్షసి, కూతురు చెప్పినట్టే, వీరాస్వామికి చీర ఖరీదు ఇచ్చింది. ఆ డబ్బు తీసుకుని బ్రతుకుజీవుడా అనుకుంటూ, వీరాస్వామి ఇంటికి తిరిగిపోతున్నంతలో, రాక్షసి పెళ్ళికూతురు, అతడి చేతికి పంజరంలో ఉన్న ఒక చిలకనిస్తూ, "దీనికి మాటలు నేర్పి ప్రాణప్రదంగా పెంచుకున్నాను. నా కాబోయే అత్త చిలకల్నీ, గోరువంకల్నే కాదు, ఆఖరుకు సీతాకోకలు చేజిక్కినా చప్పరించేస్తుందట! చిలక కారణంగా అత్తతో గొడవ పడడం ఎందుకు! ఈ మాటలు నేర్చిన చిలకను, నువ్వు తీసుకుపో," అన్నది.



వీరాస్వామి, చిలకను తీసుకుని ఇంటి దారి పట్టాడు. కొంతసేపటికి అతడు ఇంటిని సమీపిస్తున్నంతలో, తన ఇంటి ముందు కళ్ళాపిజల్లుతున్న కనకమ్మ, అతడి చేతిలో ఉన్న చిలకను చూసి, అడవిలో జరిగిందేమిటో అడిగి తెలుసుకుని, "అలాగా! చీర ధర నీకు ముట్టింది. నాకు ఆ చీర నచ్చినందుకు, నువ్వు కంచికి బయల్దేరి, మాట్లాడే చిలకను సంపాయించావు. న్యాయానికి, ఈ మాట్లాడే చిలక నాకే చెందాలి," అంటూ, వీరాస్వామి చేతిలోంచి చిలకను లాగేసుకున్నది.

కనకమ్మ ఇంట్లోకి రాగానే, ఆమె భర్త కనకయ్య, ఆశ్చర్యంగా చిలకకేసి చూస్తూ, "ఆ చిలకను ఏం చేయబోతున్నావు?" అని అడిగాడు.

"చూస్తుండు, ఈ చిలకతో మన జాతకాలు మార్చేస్తాను," అన్నది కనకమ్మ.

"చిలకతో జాతకాలు మార్చడమేమిటి?" అంటూ కనకయ్య ఆశ్చర్యపోయాడు.

"ఐతే, విను! ఎల్లుండే మన రాజుగారి కుమారుడి ఐదో పుట్టినరోజు. ఘనంగా వేడుకలు జరగబోతున్నాయి. ఈ మాట్లాడే చిలకను రాకుమారుడికి పుట్టినరోజు బహుమతిగా ఇస్తే, రాజుగారు మనకు మోయలేనంత బంగారం ఇస్తారు," అన్నది కనకమ్మ ఆనందంగా.

కనకమ్మ మాట పూర్తిచేయగానే చిలక రెక్కల్ని టపటపమనిపిస్తూ, "ఆహా! ఏమి నా అదృష్టం, ఏమి నా అదృష్టం!" అని ముద్దుముద్దుగా అంటూ పింజరం ఊచలను ఉత్సాహంగా కొరకసాగింది.

ఆ మర్నాడే కనకమ్మ, కనకయ్యలు బ్రహ్మరాక్షసి పెంపుడు చిలకతో రాజధాని చేరుకున్నారు. రాజప్రాసాదంలో యువ

రాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. కనకమ్మ, రాజుగారికి నమస్కరించి, "ప్రభూ! యువరాజు పుట్టిన రోజునాడే, అడవిలో నానా శ్రమపడి, ఈ చిలకను ఇంత పిల్లగా పట్టుకున్నాను. ఈ ఐదేళ్ళపాటూ ముద్దుముద్దుగా మాటలు నేర్పాను. యువరాజు పుట్టినరోజు బహుమతిగా తీసుకువచ్చాను," అన్నది.

కనకమ్మ మాటలు రాజూ, రాణీలకు ఎంతో ఆనందం కలిగించాయి. యువరాజు ముచ్చటపడి చిలకను చేతిలోకి తీసుకుని, "ఏదీ, నాతో మాట్లాడు!" అన్నాడు, దాన్ని ముద్దుపెట్టుకుంటూ.

ఆ వెంటనే బ్రహ్మరాక్షసి కూతురు దగ్గర మాటలు నేర్చిన చిలక, "ఆహా! ఏమి నా అదృష్టం! ఏమి నా అదృష్టం! బతికుండగా వెన్నపూసలా మిసమిసలాడిపోతున్నావు. ఛస్తు కాచిన నెయ్యిలా ఘుమఘుమలాడిపోతావేమో! నిన్ను చూస్తుంటే, ఉన్నఫళంగా విరుచుకు తినాలనిపిస్తున్నది!" అన్నది, రాకుమారుడి చెంపను గట్టిగా కొరుకుతూ.

యువరాజు గొల్లున ఏడుస్తూ, చిలకను వదిలేశాడు. ఆ మరుక్షణం చిలక రివ్వుమంటూ ఎగిరిపోయింది. రాకుమారుడి చెంపనుంచి రక్తపు చుక్కలు బయటపడడం చూసి, రాజదంపతులకు ఎక్కడలేని కోపం కలిగింది.

రాజవైద్యుడు చప్పున ముందుకు వచ్చి, రాజకుమారుడి చెంపకు చికిత్స ప్రారంభించాడు. "ఇది పొరుగు రాజ్యాల గూఢచారుల పని, మహారాజా! యువరాజు పుట్టిన రోజున అశుభాలు పలికించడానికి, వాళ్ళు దానికి మాటలు నేర్పి తీసుకువచ్చారు," అన్నాడొక రాజోద్యోగి.

కోపోద్రిక్తుడై వున్న రాజు, అప్పటికప్పుడు కనకయ్య, కనకమ్మలకు పాతిక కొరడా దెబ్బల శిక్ష విధించి, చెరసాలలో బంధించమని భటులను ఆజ్ఞాపించాడు.

కనకయ్య, కనకమ్మలకు, తాము నిర్దోషులమని నిరూపించుకుని, చెరసాలలోంచి విడుదలకావడానికి ఆరుమాసాలు పట్టింది. మళ్ళీ ఉన్న ఊళ్ళో అడుగుపెట్టడానికి మొహం చెల్లక, వాళ్ళిద్దరూ మరొక దూరగ్రామానికి వెళ్ళిపోయారు.

బ్రహ్మరాక్షసి కూతురు పెంపుడు చిలక మిథ్యాస వీరాస్వామికి పొరుగుపోరు తప్పింది.





తెలిసొచ్చిన తప్పు

సీతారాంపేటలో చిన్న వ్యాపారం చేసుకుంటూ బతుకుతున్న సీతయ్యకు, కొత్తగా పెళ్ళయింది. అతడి భార్య సీత కాపురానికి వచ్చిన నెల్లాళ్ళకే, అత్తగారు చీటికీ మాటికీ ఏదో ఒక చాదస్తపు మాట మాట్లాడుతున్నదంటూ విసుక్కుని, ఆవిడను నెమ్మదిగా పొరుగూళ్ళో ఉంటున్న ఆడబడుచు ఇంటికి సాగనంపింది. ఇక ఇంట్లో సీతా, సీతయ్యా మిగిలారు.

వాళ్ళకు ఒక పక్కన రాజయ్య కుటుంబమూ, మరొక పక్కన సోమయ్య కుటుంబమూ కాపురముండేవి. వాళ్ళిద్దరివీ పెద్ద కుటుంబాలు కావడంచేత, రాజయ్య భార్య రంగమ్మ, సోమయ్య భార్య సూరమ్మ, సీతను మంచి చేసుకుని, అవసరానికి కావలసిన ఉప్పు పప్పు పెట్టుకుపోదామని చూసేవారు. అయితే, గడుసుదైన సీత, కమ్మగా కబుర్లు చెప్పేదిగాని, చెయ్యిమాత్రం ఏమరుపాటున కూడా విదిల్చేది కాదు!

ఇలా ఉండగా–మొదట్లో బాగానే కాపురం చేసిన సీతయ్య దంపతులకు రాను రాను మాటా మాటా రావటం ప్రారంభించింది.

సీతకు పనంటే బద్ధకం. రెండు పూట్లా వంట చేసే బదులు, ఏకంగా ఒక్కసారే వండిపెట్టేస్తే, పనితోబాటు ఖర్చుకూడా కలిసొస్తుంది గదా అని ఆమె ఆలోచన. కానీ, రాత్రి పొద్దు పోయేదాకా దుకాణంలో పనిచేసి వచ్చే సీతయ్య, భార్య విస్తట్లో వడ్డించిన భోజనం చూసి విసుక్కుంటూ, "ఏ పూటకాపూట పిడికెడు బియ్యం ఉడకేస్తే, నీ సొమ్మేం పోతుంది? మా అమ్మ ఏనాడూ నాకిలాంటి చద్దికూడు పెట్టలేదు!" అనేవాడు.

ఆ మాట వింటూనే సీత గయ్యిమని, "నృ వ్వ్య, మీ అమ్మ అలాంటి జమీందారీ పనులన్నీ చెయ్యడంవల్లే, నా బతుకు ఇంత కష్టంగా మారింది. మా పెద్దమ్మ కూతురి మొగుడికి మూడెకరాల వ్యవసాయమే దిక్కు! అయితేనేం, పెళ్ళిలో పెట్టిన ఆరు తులాల బంగారం కాక, పెళ్ళయి ముచ్చటగా మూణ్ణెల్లు తిరిగే సరికల్లా, రెండు తులాల ముత్యాలహారం చేయించాడు. పగలూ రాత్రీ వ్యాపారం వెలగబెడుతున్నా పెళ్ళిలో మూడు తులాల బంగారం పెట్టడానికే, మీ తల్లీ కొడుకులిద్దరూ మాతీ

లక్ష్మీగాయత్రి



ముక్కూ తిప్పుకున్నారు. పెళ్ళయి ఆర్నెల్లు కావస్తున్నా వు ళ్ళీ ఒక కాణీ బంగారం కూడా ఎరగను!'' అంటూ గు క్కతిప్పుకోకుండా దండకం చదివేది.

అంతే! ˘ణంలో వ్రూ టా వ్రూ టా పేరిగి చిలికి చిలికి గాలివాన అయ్యేది. ఒకసారి ఇలాగే ప్రారంభమైన చిన్న గొడవతో సీతయ్య బాగా రెచ్చిపోయి, ''నీలాంటి గయ్యాళిదాంతో కాపురం చేసుకంటే దిక్కులేని వాడిలా ఏకాకి బత్రు కు బతకడవ్రే, నాకూ స్రు ఖం! ఫౌ, ఎక్కడికిపోతావో ఫో!'' అంటూ భార్య రెక్క పట్టుకుని విస్రు రు గా గడపికేసీ తోశాడు.


ఇందు కు నెత బాగా ఉక్రోషిపిడి, గబ గబా నాలు గు చీరలు వ్రూ టగట్టుకుని, ''ఇదిగో పొతు న్నా! కాకిలాగే బత్రు కుతావో, హింసిలాగే బత్రు కుతావో, నీ ఇష్టిం వచ్చినట్టు బత్రు కు. వు ళ్ళీ నీ అంతట న్ర వ్మూబతివ్రూ లి తీస్రు కువచ్చేదాకా, నీ గడపిలో కాలు పేడితే అడుగు!'' అంటూ గట్టిగా అరిచి చెబుతూ గడపి దాటేసింది.

''నిన్ను బతివ్రూ లి తీస్రు కురావడవ్రూ? అలాంటిపని కల్లోకూడా చెయ్య్యన్ర. నా బత్రు కు నేస్ర వ్రు హారాజుగా బత్రు కుతాన్ర. ఇక ఫౌ,'' అంటూ నెతయ్య్య కూడా గట్టిగా కేకపెట్టి చెప్పి, ఢాలు న తలు మీకుూ స్రు కున్నాడ్ర.

˘ణాలవీ ద జరిగిందేవ్రు టో ఇరు గ్రూ పొర్రు గు లకు తెలిసీపోర్రు ంది. తర్వాత ఒక గంటర్రు నా గడవకుండానే, రంగవ్రు ్మ వేడివేడి గారెలు, అల్లప్పిచ్చడి తెచ్చి, నెతయ్య్య వ్రు ంద్ర పేట్టి, ''తవ్రు ్మడ్రూ, ఒక్కడివీ ఏంపాట్లు పిడ్ర తు న్నావో అ ని ప్రాణం కొట్టుకుపో ర్రు ందంటే నప్రు ్మ! ఆకలివీ ద ఉంటావని, గారెలు వేస్రూ నే పిట్టు కొచ్చాన్ర. వేడివేడిగా తిను!'' అన్నది.

అల్లప్పిచ్చడి ఘు వ ఘు వ లా, వేడి వేడి గారెలూ సీతయ్య్య నోర్రూ రించార్రు. అతడ్రు పళ్ళెం అందుకుని వెంటనే ఒక గారెముక్క తు ంచి నోట్లో వేస్రు కున్నాడ్ర.

రంగవ్రు ్మ ఆనందంగా అతడికేసీ చూ స్రూ, ''తవ్రు ్మడ్రూ, ఒక చిన్నవ్రూ ట అడ్ర గు తాన్ర. ఏవీ అన్ర కోమూదా?'' అంటూ నేర్పుగా వ్రు ందరికాళ్ళకు బంధం వేసీ, ''నీ వ్రే నకోడలికి ఇవాళ ˘పెళ్ళిచూ పుర్రు. శు భవ్రూ అని ఇవాళ బిడ్డ మెడలో వెయ్యడానికి, ఒక అర తులం గొలుసుకూడా లేదు. బోసి మెడతో పీల్లన్ర ఎలా చూ పించాలా అని, నిన్నటి న్ర ంచి ఒకే బాధపిడ్ర తు న్నాన్ర. నెత గొలు స్రు ఒక్కసారి ఇస్తీవా, పేళ్ళివార్రు గడపి దిగిన వ్రు రు ˘ణం, నీ గొలు స్రు నీకు పిట్టు్లో పేట్టి తిరిగి ఇస్తాన్ర. అన్నట్టు, పేళ్ళివార్రు వచ్చేవేళకు న్ర వ్మూ కూడా రావాలి స్రు వ్రూ! దగ్గర్రు ండి



పూ పిఠు జరిపించి, పూ తోబాటే నాలు గు మెతుకులు తిని వద్దువుగాని,'' అన్నది.

ఎంతో ఆత్మీయు ంగా మఝ్న రంగవు్మ వూ టలు , పేళ్యాం పీు ద వు ండిపోతు న్న సెతయ్య వు నసు కు చాలా సింతోషిం కలిగిం చాల్ఱు . అతడ్డు తక్షణం లేచి వెళ్ళి, పెట్టిలో మఝ్న సెత గొలు సు తెచ్చి, రంగవు్మ చేతిలో పేడ్డు తూ , ''పిట్టుకెళ్ళ అక్కయూ ! ఖంగార్డు పిడకు, తావెగా ఇద్దు మూానిలే,'' అన్నాడ్డు .

రంగవు్మ ఆనందంగా, ''వూ నాయు నే, వూ తం(డ్రీ!'' అంటూ గొలు సు అందు కుని, చెంగున ముడివేసుకుని వెళ్ళబోయింది.

సిరిగ్గా అప్పుడే గు వు్మంలో అడు గు పేట్టిస ఒక నడివయు సు వ్యక్తి, రంగవు్మను నిశితంగా చూ స్తూ, "ఎవ(రా అబ్బాయు , ఈవిడ? ఏవి టి తావెగా ఇద్దు మూానిలే అంటు న్నావూ?''

అంటూ (ప్రశ్నించాడ్డు .

హఠాత్తుగా వచ్చిన పినతం(డి వెంకటేశం రాక సెతయ్యకు ఆనందాన్నీ, రంగవు్మకు గాభరాన్నూ కలిగించాల్ఱు .

వెంకటేశం విషియు ం తెలు సు కుని రంగవు్మ వైపు తిరిగి, ''ఆ గొలు సు సెతది కాదవు్మా, నా కూతు రిది. పేళ్ళిలో కోడలికి పేట్టడానికి, అరతు లం గొలు స్కైనా చేల్లు ంచలేకపోయూ నని వూ వదిన, నా కూతు రు గొలు సు అరు మా తీసు కుంది. ఇప్పుడు నా కూతు రు కు కూడా పేళ్ళి కుదిరింది గనక, ఆ గొలు సు అడిగ పిట్టు కుపోదావు నే వచ్చాను ,'' అంటూ చెయ్యి జాపాడు.

పీనతం(డి ఎంతో ధాటీగా చెబుతున్న అబద్ధాన్ని విని సెతయ్య విస్తుపోయూ డు . అయినా, అతడన్నదాన్ని కాదనలేక అయోవు యు ంగా చూ స్తుండగానే, రంగవు్మ మొహం మాడ్చుకుని గొలుసు తీసి వెంకటేశం చేతుల్లో విసిరినట్టుగా పడేసి విసవిసా నడుస్తూ వెళ్ళి పోయి ంది.

రంగవు్మ గడప దాటు తూ ండగా, సీు రవు్మ చేతిలో ఒక పేద్ద ఖాళీపాత్ర పిట్టు కుని లోపిలికి అడుగుపెట్టి, అక్కడ ఎదురైన వెంకటేశాన్ని చూ సీ తడబాటు గా ఆగిపోయి ంది.

''ఎవరవు్మా ను వ్వు? ఏం కావాలి?'' అని వెంకటేశమే వు ర్యాదగా సీు రవు్మను (ప్రశ్నించాడ్డు . ఆ (ప్రశ్నకు సీు రవు్మ వు రింతగా తడబడు తూ , ''ఇంట్లో బియ్య ం నిండు కున్నాయి . పిల్లలు ఆకలంటూ గోల చేస్తున్నారు ...'' అంటూ ఏదో చెప్పబోయింది.

ఆమె మాట ఇంకా పూర్తి కాకుండానే తెరచిమఝ్న పేరటి వాకిట్లోంచి సెత సు డిగాలిలా లోపిలికి వస్తూ, ''అంతా శు ద్ధ అబద్ధం! నిన్న సాయు ం(తవే నీ పేద్దకొడు కు ఇంతలావూ

బియ్య్యం వ్రూ ట ఎత్తుకు రావడం, నేన్ర కళ్ళారా చ్రూ శాన్ర ,'' అంట్రూ భర్తవైపు తిరిగి, ''చాలాసపిట్ను్నంచీ నేన్రూ, వ్రూ వ్ర య్య్యగార్రూ కిటికీ పిక్కన నక్కిమాడి లోపిల జర్ర గ్ర త్ర న్న దంతా చ్రూ స్రూ్తనే మ్నా్నం. నేన్ర లేకపొవడం చ్రూ సీ ఇర్ర గ్రూ పొర్ర గ్రూ వ్రి వ్ర్మల్ని ఎలా వ్రూ య్ర చేస్తున్నారో చ్రూ శారా?''అని అడిగింది.

ఊహించని నెత రాకకు సిర్రూ రవ్ర్మతో బాట్ర , నెతయ్ర్య కూడా తెల్లబోయ్రూ డ్ర .

స్రూ రవ్ర్మ వెళ్ళిపోయ్రూ క వెంకటేశం, నెతయ్ర్య నెతవ్ర్మలతో, ''చ్రూ శారా, సిహినంగా అన్యోన్యతన్ర పేంచ్ర కుంట్రూ బత్ర కుల్ర గడపివలసీన ఆల్ర వ్ర గల్ర , అన్ర ˊఇం కీచ్ర లాడ్ర కుంట్రూ ంటే, స్వార్థపిర్ర ల్ర దాన్ని స్వప్రయోజనాలకు ఎలా ఉపయోగించు కుంటారో అర్థవ్ర థదా?''అని ఒక ˊఇం ఆగి, ''ఇప్పుడు నే చెప్పబోయేది, మీ భార్యాభర్తలు శ్రద్ధగా వినండి! వదిన్న కూత్ర ర్ర ఇంట ఉన్న ప్పిటికీ, తన కొడ్ర కూ, కోడల్రూ ఎలా కాపిుఠం చేస్తున్నారో అనే బెంగతోనే మ్నాది. ఆ సింగతి మీకు చెప్పడానికే బయలుదేరాను. సివ్ర య్రూ నికి నేన్ర రాబట్టిసిరిపొర్ర ంది,'' అంట్రూ గొల్ర స్ర న్ర నెతకు ఇచ్చాడ్ర .

''దారిలో వీ ర్ర నాకు ఎద్ర రవడం, వ్రూ ఇద్దరి అద ష్టం, చినవ్రూ వ్ర య్రూ్య!'' అంట్రూ నెత కళ్ళద్ద కున్నది.

''వ్రూ వదిన, కాబోయే కోడలికని పేస్రూ పేస్రూ కూడబెట్టి ఈ గొల్ర స్ర చేర్ర ంచింది. అలాంటి మనిషిని మంచీ చెడూ ఆలోచించ కుండా ఇంట్లోంచి సాగనంపావషా ఇంట్లో అన్ర భవజ్ఞులైన పేద్దవాళ్ళ్ళ మాడాలని, వాళ్ళమాటను గౌరవించాలని, నీకిప్పటికైనా బోధపిడినంద్ర కు చాలా ఆనందంగా మ్నాది,'' అన్నాడు వెంకటేశం.

ఆ వ్రూ టలకు నెత తల వంచ్ర కుని, ''నా తప్పి తెలిసొచ్చింది! ఈ అన్ర భవాన్ని ఇంక ఎన్నడ్రూ వ్ర ర్చిపొన్ర , నన్ను ˊవ్రి ంచండి,'' అంట్రూ నెతయ్ర్యకేసీ చ్రూ స్తూ, ''అత్తయ్ర్యన్ర తీస్రి కురావడానికి ఈయ్ర న ఇవాళే బైల్ర దేర్ర తార్ర ,'' అన్నది.

భార్య వ్రూ టలకు నెతయ్ర్య మొహంలో ఆనందం తొణికిసిలాడింది. అది చ్రూ సీన నెత త ప్తీపిడ్ర త్రూ , వెంకటేశంతో, ''అత్తయ్య వచ్చేదాకా వీ ర్ర వెళ్ళడానికి వీల్ర లేద్ర . ఆవిడ వచ్చాక రెండు రోజులైనా మాడి వెళ్ళ డ్ర ర్ర గాని,'' అన్నది.



ఆర్య

అజ్ఞాత యువరాజు విచిత్ర సాహస గాథ!

అతడి బాల్యం
వన్యప్రాణుల మధ్య ఉన్నంతకాలం
హాయిగా గడిచిపోయింది!
యువకుడిగా మానవ ప్రపంచంలో
అడుగు పెట్టాకే-
మొదలయ్యాయి అడుగడుగునా ఆపదలు!
ప్రాణాలకే గురిపెట్టిన ఘోర ప్రమాదాలు!!
ముంచుకొచ్చిన ఆ ముప్పు
అడవిజంతువుల నుంచి కాదు!
భయంకర మానవ మృగాల నుంచి!!
అతడు బలవంతుడు ... ధైర్యవంతుడు ...
శత్రుమూకను చీల్చి చెండాడడానికి వెనుకాడని
సాహసివీరుడు! ఎవరీ ఆర్య?
వింత అజ్ఞాత యువరాజు!

చందమామ జూలై 2003 సంచిక నుంచి
'అజ్ఞాత యువరాజు విచిత్ర సాహసగాథ'ను కొత్త
చిత్రకథ(కామిక్స్)లో చదివి ఆనందించండి!

మీ సమీప ఏజంటు వద్ద
ఈ రోజే మీ కాపీ రిజర్వ్
చేసుకోండి!

S.Gandhi Ayya



తీరని పగ


వు లయ పిరిసిర ప్రాంతంలో వూ రదేమణనే ఒక ఐంద్రజాలికుదు ండేవాదు . అతనికి అనేక వు ంత్రవిద్యలు తెలు స్పి . కాని అతను వాటిని ధనార్జనకు వినియోగించక, బీదవాడుగానే ఉంటూ వచ్చాదు . వూ రదేమణికి లమణనే కొదు కుండేవాదు . వాడికి తండ్రి తన విద్యలన్నీ నేర్పించాదు .

తండ్రిలాగా కాక లమణికి తన విద్యలతో ధనవ్రూ , కీర్తీ గడించాలని త ష్ణి కలిగింది. అందు చేత వాదు స్వగ్రావు ం విడిచి దేశాల వెంబడి బయలుదేరాడు. దేశాటన చేస్తూ లమణు తోరణదేశానికి వచ్చాదు .అతను అక్కడి రాజు వద్దకు వెళ్ళి, తాను ఐంద్రజాలికుణ్ణనీ, తన విద్యతో అనేకమంది రాజులను మెప్పించా ననీ,రాజుగారి అను వు తి అయి తే ఇక్కడ కూడా ప్రిదర్శన ఇస్తాననీ విజ్ఞాపినచేసు కున్నాదు .

తోరణదేశపురాజుకు లేక లేక ఒక ఏడాది క్రితవే ఒక వు గపిల్లవాదు కలిగాదు . ఆ పిల్లవాడి జాతకం చూ సీన జ్యోతిష్కు కలు , రెండో ఏట ఆ పిల్లవాడికి ఒక ఐంద్రజాలికుడి వ్రూ లాన పె నయెాగం కలుగుతుందని చెప్పారు. అది మొదలు రాజుకు ఇంద్రజాల వు న్నా, ఐంద్రజాలికులన్నా సింహస్వప్నంగా ఉంటు న్నది.

అప్పుదు లమణు వచ్చి తాను ఐంద్ర జాలికుణ్ణని చెప్పగానే రాజుకు దడపుట్టు కొచ్చింది. తన కొడుకు భద్రసేనుడికి రెండో ఏదు ప్రవేశించగానే ఈ ఐంద్రజాలికుడెక్కడి నుంచో ఊడిపడ్డాదు ! వీడివల్ల తన కొదు కుకు ఏదో కీదు న్నది!

రాజిలా అను కుని వు ంత్రితో రహస్యంగా మాట్లాడి, ఎలాగైనా ఈ ఐంద్రజాలికుణ్ణి కడ తేర్చే ఉపాయ ం చూ డవు న్నాదు . వు ంత్రి లమణ్ణి ఏకాంతంగా పిలిపించి, "ఇంద్రజాల విద్య అంటే వు హారాజుగారికి చాలా ఇష్టం. అందుచేత నీకు ప్రత్యేకమైన అతిథి సత్కారం ఏర్పాటు చేయు వు న్నారు . ఇవాళ వు ధ్యా దివాణంలోని అతిథిగ హంలో రాజుగారి ఆతిథ్యం స్వీకరించు . నీ ప్రిదర్శనం రేపిటికి ఏర్పాటు చేస్తాం," అన్నాదు .



లవుడు పరమానందభరితుడై అందుకు సివు ్మతించాడు . ఆ రా్రతే అతను వు ం్రతి పేట్టించిన విషాన్నం తిని చనిపొయా డు . తెల్ల వారేలోపుగా వు ం్రతి లవుడిశవాన్ని నౌకర్లచేత రహస్యంగా పాతేపు ంచాడు .

ఎంత రహస్యంగా జరిగినప్పటికీ ఈ దారు ణహిత్య గు రించి వార్తపొక్కనే పొక్కింది. కొద్ది వూ సాలలో అది వూ రదేవుడి దాకా వెళ్ళింది. తనకొడు కును హిత్యచేశారన్న వూ ట నిజమో కాదో తెలుసుకునేటందుకతను స్వయు ంగా బయు లు దేరి, తోరణదేశానికి చేరు కున్నాడు . లవుడు తోరణకు వచ్చినట్టు తెలిసినవార్రు న్నారు . కాని వాడు అక్కడి నుంచి ఎటు వెళ్ళాడో, ఏమయ్యాడో చెప్పినవారు లేరు . లవుణ్ణి దివాణానికి అతిథిగా పిలిచి చంపించారన్న వార్త నగరంలో చాలావు ంది విని ఉన్నారు .

వూ రదేవుడు స్వితః చాలా వు ంచివాడు . కాని, ఏ కారణవూ లేకుండా రాజు తన కొడు కును చంపించాడని విన్న వూ దట అతనిలో పిగ రగిలింది. అతను రాజభవనం ్రపాంతంలోనే సించరిస్తూ, రాజకువూ రు ణ్ణి దాసెలు వన విహారానికి తీసు కువచ్చినప్పుడు తన విద్యలతో దాసెలను ఏవూ ర్చి, కను కట్టు చేసి, రాజకువూ రు ణ్ణి ఎత్తు కుని తన దేశానికి తిరిగి వెళ్ళిపోయాడు. అతను ఇంటికి చేరు కుని, రాజకువూ రు డి దు స్తు లూ, ఆభర ణాలూ విప్పి ఒక పెట్టెలో పెట్టి, ఆ కు్రవాణ్ణి, తన కొడు కులాగే పెంచసాగాడు .

తోరణ రాజు తన కొడుకునెవరో ఎత్తుకు పొయూ రని తెలియు గానే హితాశు డైపొయూ డు . తాను తీసు కున్న జా్రగత్త అంతా వ థా అయి ంది. లేక లేక కలిగిన కొడు కు కాస్తా పొసేపొయూ డు . కొడు కుకోసం విలపిస్తున్న రాజుతో వు ం్రతి, "వు హారాజా, విచారించ కండి. ఏది జరు గ తు ందని రాసిపేట్టి ఉన్నదో అదే జరిగింది. అబ్బాయి ని ఎత్తుకుపొయి న వాడు తప్పికఐం్రదజాలికుడేఅయి ఉంటాడు ; వు నం చుపిన కు్రవాడితు్రడో, దగ్గిర బంధు వో అయి ఉంటాడు . ఇది వు నం చేజేతు లా చేసు కున్నదేనని నాకు తొస్తు న్నది. అయి నా వున జ్యోతిష్కు లు అబ్బాయి కి ్రపాణహాని ఉన్నట్టు చెప్పలేదు. కొంతకాలానికి వు ంచి రోజులు వచ్చి అతనే వస్తాడు ," అన్నాడు .

లవుడు హిత్య చేయు బడేనాటికి పిదహా రేళ్ళవాడు . వూ రదేవుడు రాజకువూ రు ణ్ణి పిదహారేళ్ళ నిండేదాకా పేంచి తనపిగ తీర్చు కునే ్రపియు త్నం ్రపారంభించాడు . అతను రాజమి్రతు ణ్ణి వెంటబెట్టుకుని తోరణదేశానికి

వచ్చి, ఒక సత్రంలో దిగాడు. అతను రాజకుమారుడితో, "నాయనా, నువ్వీ పెట్టె తీసుకుని రాజుగారి దర్శనం చెయ్యి. నువ్వు పసివాడివైఉండగా నీ అన్న ఈ తోరణరాజుగారి ఆతిథ్యం పొందాడు. వారు ఆ అన్నకిచ్చిన బహుమానానికి బదులుగా ఈ పెట్టెను వారికి ఇస్తున్నట్టు చెప్పి మరీ ఇవ్వు," అన్నాడు.

రాజపుత్రుడు పెట్టె తీసుకుని రాజుగారి దర్శనం కోసం సభకు వెళ్ళాడు. అతను రాజుగారికి నమస్కారం చేసి, "మహారాజా, నేను మారదేశానే ఇంద్రజాలికుడి కొడుకును. చాలా ఏళ్ళక్రితం మా అన్న ఇంద్రజాలం చూపిస్తానని వచ్చినప్పుడు మీరు అతనికి ఆతిథ్యమిచ్చి మంచి బహుమానమిచ్చారు. అందుకు ప్రతి బహుమానంగా మా తండ్రి మీకీ పెట్టె ఇమ్మన్నాడు," అంటూ తాను తెచ్చిన పెట్టెను రాజుగారి ముందు పెట్టాడు.

రాజుగారు ఆతృతగా పెట్టె మూత తీసి చూడగానే, తన కొడుకు కనిపించకుండా పోయినప్పుడు ధరించిన దుస్తులూ, నగలూ అందులో ఉన్నాయి.

దుఃఖంతోనూ, కోపంతోనూ ఆయనకు మతిపోయినట్టయింది. ఆయన ఆవేశంతో కత్తి దూసి తన కొడుకును చంపబోయాడు. మంత్రి ఆయనను అడ్డుపడి, "తొందరపడకండి, మహారాజా, ఇవి అబ్బాయి వస్తువులన్నమాట నిజమే. కాని ఆ ఇంద్రజాలికుడు అబ్బాయిని నిజంగా చంపి ఉన్నట్టయితే వాటిని అప్పుడే పంపించి ఉండేవాడు. ఈ కుర్రవాడు చూడగా అబ్బాయి మనిషిగానే కనిపిస్తున్నాడు," అన్నాడు.

మంత్రి రాజుగారి ముందున్న పెట్టెనుంచి వస్తువులను ఒక్కొక్కటే బయటికి తీయగా, అట్టడుగున ఒక చిన్న చీటీ ఉన్నది. అందులో ఇలా ఉన్నది: "రాజా, నీ కొడుకునే నీవు హత్య చేశావు. ఒకనాడు నా కొడుకును చంపించినందుకు నేనిలా పగ తీర్చుకున్నాను."

మంత్రి అడ్డుపడి ఉండకపోతే, ఇంద్రజాలికుడు ఊహించినట్టుగానే ఆయన తన కొడుకును తానే చంపి ఉండేవాడు. రాజు తన కొడుకును కౌగిలించుకుని ఆనందబాష్పాలు రాల్చాడు. ఆయన వెంటనే తన మనుషులను సత్రానికి పంపి ఇంద్రజాలికుణ్ణి పిలిపించి, లమ్మణ్ణి తాను నిష్కారణంగా చంపినందుకు క్షమాపణ చెప్పుకుని, అతనికొక మంచి ఈనాం ఇచ్చి తనవద్దనే ఉంచుకున్నాడు.



వినోద సమయం



సింద్రెల్లా గుమ్మడికాయ రథం మీద విలాసంగా విహరిస్తోంది. కొన్ని జంతువులు ఆమె కేసీ ఒకసారి చూడడానికి ఉబలాటపడుతున్నాయి. ఆ జంతువులు ఏవేవో మీరు గుర్తించగలరా?



మున్నీ అద్దంలో ఉయ్యాలలూగుతున్నట్టు కల కంటోంది. ఈ రెండు చిత్రాల మధ్య ఎనిమిది తేడాలు ఉన్నాయి. వీటిలో ఎన్నింటిని మీరు కనుగొనగలరో ప్రయత్నించి చూడండి.





మున్నీ రెండవ కల కంటున్నది. అక్కడ ఏం జరుగుతున్నదా అని ఎలుక రింకూ ఆశ్చర్యంతో తలెత్తి చూస్తున్నది. రింకూకు అక్కడికి వెళ్ళేదారి చూపి సాయ పడగలరేమో చూడండి.

(సమాధానాలు 66 పేజీలో)





ఆదమరచి నిద్రపోతున్న అందాలభరిణ మున్నీ చిన్న మత్స్యకన్య అయినట్టు తియ్యటి కల కంటోంది. ఆమె కల మరింత ఆకర్షణీయంగా ఉండేలా చక్కని రంగులు వేయండి చూద్దాం.



వ్యాఖ్యలు రాయండి!

ఫోటో వ్యాఖ్యల పోటీ







ఈ ఫోటోలకు ఒక్క మాటలోగాని, చిన్నవాక్యంలోగాని వ్యాఖ్యలు రాయగలరా? రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.

వ్యాఖ్యలను కాంపిటీషన్ పోస్టుకార్డు పైన రాసి ఈ నెల 25వ తేదీలోగా మాకు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు ఆగస్టు 2003 సంచికలో ప్రచురిస్తాం. ఉత్తమమైన వ్యాఖ్యకు రూ.100 బహుమానం.

ఫోటో వ్యాఖ్యల పోటీ: చందమామ, 82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ,
ఈకాట్టుతాంగల్, చెన్నై - 600 097.

అభినందనలు

ఏప్రిల్ 2003 సంచికలో బహుమతి పొందిన
వ్యాఖ్యలు పంపినవారు:
శ్రీమతి ఇ.ఎఫ్. స్నేహమాలిని (టీచర్)
డా/ఆఫ్, ఎస్.ఇ. కరుణాకరన్
5-36, భారతం మిట్ట
పాకాల పోస్ట్ - 517 112. చిత్తూరు జిల్లా (ఆం.ప్ర)

ఫోటో వ్యాఖ్యల పోటీ:





మొదటి ఫోటో: గ్ర శ్ర మశ్రు నేర్పేవదివిస్తా!
రెండవ ఫోటో: బొమ్మల్లో బొమ్మనై కొలువుంటా!!

వినోద సమయం సమాధానాలు
(పేజీలు 64-65)



సింద్రెల్లాను చూడడానికి ప్రయత్నిస్తున్న జంతువులు

ఎనిమిది తేడాలు: మున్నీ చెవి రింగు; జుట్టు ముడి; చెట్టు కొమ్మ; పైనున్న పక్షిరెక్కలు; పాము తోక; పాము మీది చారలు; కనిపించని మేఘం; కిందవున్న పక్షి రెక్కల సంఖ్య.

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 600 026 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor : Viswam


Good news
for young
bookworms!



CHANDAMAMA (Telugu) June 2003
Regd. with Registrar of Newspaper for India No. 1114/57
Registered No. TN/PMG(CCR)-590/03-05
Licensed to post without prepayment No. 373/03-05
Foreign - WPP. No. 374/03-05





